http://www.agnidharanews.com

# అగ్నిధార

బుధవారం 5 ఫిబ్రవరి 2025

నిజాల నిప్పు కణిక

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5   వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828

## రాజకీయాల్లో, స్థానిక సంస్థల ఎన్నికల్లో

# బీసీలకు 42 శాతం సీట్లు

- అన్ని పార్టీలూ బీసీలకు 42 శాతం సీట్లు ఇవ్వాలని విజ్ఞప్తి
- 56% ఉన్న బీసీలకు తగిన గౌరవం ఇస్తాం
- కులగణన సర్వేపై సీఎం రేవంత్ రెడ్డి
- సర్వేలో కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు వివరాలు ఇవ్వలేదు!
- బీఆర్ఎస్ నేతలు కుల గణనలో ఎందుకు పాల్గొనలేదో చెప్పాలని నిలదీత
- బీజేపీ ఎంపీ డీకే అరుణ కూడా కుల గణన సర్వేలో పాల్గొనలేదన్న ముఖ్యమంత్రి
- సర్వేలో భూముల వివరాలు చెప్పాలని అడిగితే సమాచారం ఇవ్వలేదని విమర్శ
- ఎస్సీలను కమిషన్ మూడు వర్గాలుగా విభజించిందన్న ముఖ్యమంత్రి
- 15 శాతం రిజర్వేషన్‌ను సిఫార్సు చేసిందని వెల్లడి



హైదరాబాద్

తెలంగాణలో రాజకీయంగా, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం సీట్లు కేటాయిస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ వేదికగా ప్రకటించారు. అన్ని రాజకీయ పార్టీలు కూడా బీసీలకు 42 శాతం సీట్లు కేటాయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అసెంబ్లీలో సామాజిక, ఆర్థిక, కుల గణనపై చర్చ సందర్భంగా ఆయన ఈ ప్రకటన చేశారు. కుల సర్వేను మొత్తం నాలుగు భాగాలుగా విభజించినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. వాటిలో మొదటి మూడు భాగాలను సభలో ప్రవేశపెడుతున్నామని ఆయన పేర్కొన్నారు. నాలుగో భాగంలో పౌరుల వ్యక్తిగత సమాచారం ఉన్నందున, వ్యక్తిగత గోప్యత చట్టం ప్రకారం దానిని సభలో ప్రవేశపెట్టలేమని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో 3.54 కోట్ల మంది సర్వేలో పాల్గొన్నారని ముఖ్యమంత్రి వెల్లడించారు. ఏ, బీ, సీ, డీ, ఈ వర్గాలుగా ఉన్న బీసీల మొత్తం జనాభా రాష్ట్రంలో 56.33 శాతంగా ఉందని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం ఓసీలను 20 శాతానికి పైగా చూపించిందని, ప్రస్తుత కుల సర్వే ప్రకారం ఓసీల జనాభా 15 శాతంగానే ఉందని ఆయన అన్నారు. గత ప్రభుత్వ సర్వేలో బీసీలు 51 శాతంగా ఉంటే, తమ కుల సర్వేలో అది 56 శాతానికి - మిగతా3లో



## ఫిరాయింపు ఎమ్మెల్యేల ఎపిసోడ్‌లో

# కీలక పరిణామం

- ఎమ్మెల్యేలకు అసెంబ్లీ కార్యదర్శి నోటీసులు
- ఫిరాయింపు విషయంలో వివరణ కోరుతూ నోటీసులు
- వివరణ ఇచ్చేందుకు సమయం కావాలని కోరిన నోటీసులు అందుకున్న ఎమ్మెల్యేలు

హైదరాబాద్

తెలంగాణలో పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల ఎపిసోడ్‌లో కీలక పరిణామం చోటు చేసుకుంది. కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు అసెంబ్లీ కార్యదర్శి నోటీసులు ఇచ్చారు. ఫిరాయింపు విషయంలో వివరణ కోరుతూ నోటీసులు ఇచ్చారు. లిఖితపూర్వకంగా వివరణ ఇవ్వాలంటూ అందులో పేర్కొన్నారు. బీఆర్ఎస్ వేసిన అనర్హత పిటిషన్ ఆధారంగా శాసన కార్యదర్శి నరసింహా చార్యులు మంగళవారం నోటీసులు పంపించారు. సుప్రీంకోర్టు ఆదేశాలతోనే అసెంబ్లీ కార్యదర్శి - మిగతా3లో

# కేసీఆర్‌పై కేడర్‌లో తగ్గుతున్న విశ్వాసం?



- పబ్లిక్ మీటింగ్ పెట్టి మరీ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తానంటున్నారు
- మనం కొడితే మామూలుగా ఉండదని సినీ డైలాగులు చెప్పి ఫాంహౌస్‌కి వచ్చిన కేడర్తో తెగ చప్పట్లు కొట్టించుకుంటున్నారు.
- ఎన్నికల్లో ఓటమి తర్వాత మాజీ ముఖ్యమంత్రి ప్రజాక్షేత్రంలో కనిపించడం మానేశారు
- ఈ సారైనా సార్ మాట నిలబెట్టుకుంటారా అని పార్టీ కేడర్ తెగ చర్చించుకుంటుందంట

హైదరాబాద్

మాటల మాంత్రికుడు కేసీఆర్ మళ్లీ యాక్టివ్ అవుతానంటున్నారు. పబ్లిక్ మీటింగ్ పెట్టి మరీ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తానంటున్నారు. మనం కొడితే మామూలుగా ఉండదని సినీ డైలాగులు చెప్పి ఫాంహౌస్‌కి వచ్చిన కేడర్తో తెగ చప్పట్లు కొట్టించుకుంటున్నారు. అయితే ఎన్నికల్లో ఓటమి తర్వాత మాజీ ముఖ్యమంత్రి ప్రజాక్షేత్రంలో కనిపించడం మానేశారు. అప్పుడప్పుడు ఆయన మాట్లాడిన వీడియోలను పార్టీ నేతలు విడుదల చేయడమే గాని.. బడ్జెట్ సమావేశాల రోజున తప్ప కేసీఆర్ బయటకొచ్చింది లేదు. అట్లాంటిదిప్పుడు నెలాఖరులో బహిరంగ సభ అంటున్నారు. ఆయన ఫాంహౌస్ స్టేట్‌మెంట్‌పై గులాబీ శ్రేణుల్లోనే నమ్మకం కనిపించడం లేదంట. ఈ సారైనా సార్ మాట నిలబెట్టుకుంటారా అని పార్టీ కేడర్ తెగ చర్చించుకుంటుందంట.మన కొడితే దెబ్బ ఎంతగట్టిగా ఉంటుందో అధికార పార్టీకి చూపిద్దాం..ఇదీ మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పదేపదే ఇచ్చే స్టేట్‌మెంట్. ఎన్నికల్లో ఓటమి తరువాత ఆయన పెద్దగా బయటకు వచ్చి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించిన దాఖలాలు లేవు. బడ్జెట్ సమావేశం రోజున మినహాయించి కనీసం - మిగతా3లో



## కులాల లెక్కల ప్రకారమే


# ప్రభుత్వ పథకాలు

- ఇంటింటి కుల సర్వే ఎన్నో ఒడిదుకులు ఎదురుకుంటూ ఈ కార్యక్రమం కొనసాగింది:
- బలహీన వర్గాలకు సంబంధించి మీరు ఇంకా న్యాయం చేయాలనుకుంటే సలహాలు సూచనలు చెప్పండి.
- బలహీన వర్గాల శాఖ మంత్రిగా వాటన్నిటిని బలహీన వర్గాల అభివృద్ధికి తీసుకుపోతాం
- ప్రతిదీ రాజకీయం చేసినట్టు బలహీన వర్గాల ఆకాంక్షలను రాజకీయం చేయకండి
- తెలంగాణ అన్ని జిల్లాల్లో స్వేచ్ఛగా తమ ఆకాంక్ష ముందుకు తీసుకుపోవాలి

## పేదరిక నిర్మూలనే తమ ప్రధాన ధ్యేయం



- గతంలో ఢిల్లీ నుంచి రూపాయి పంపితే గ్రామాలకు 16 పైసలు చేరేవి
- రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ
- లోక్ సభలో ప్రధాని మోదీ స్పీచ్
- రాష్ట్రపతి ప్రసంగం తమలో ఆత్మవిశ్వాసం నింపిందని వెల్లడి
- గత ప్రభుత్వాలపై విమర్శనాస్త్రాలు
- గత పదేళ్ల కాలంలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటికి తీసుకువచ్చాం



## రాహుల్ చైనా వ్యాఖ్యలపై

# రాజ్‌నాథ్ నిప్పులు

- "జాతీయ ప్రయోజనాలకు సంబంధించిన విషయాల్లో రాహుల్ గాంధీ బాధ్యతారహిత వ్యాఖ్యలకు పాల్పడడం విచారకరం
- భారత భూభాగం ఏదైనా చైనా చేతుల్లోకి వెళ్లిందంటే అది అక్సాయ్ చిన్‌లోని 38,000 చదరపు కిలోమీటర్లు భూభాగం మాత్రమే.

# అసెంబ్లీకి హాజరుకాని కేసీఆర్‌కు ప్రతిపక్ష హోదా ఎందుకు




- తీన్మార్ మల్లన్న పరిధి దాటి మాట్లాడితే క్రమ శిక్షణ చర్యలు ఉంటాయి
- బీసీ కులగణనతో రాహుల్ గాంధీ ఆశయం నెరవేరింది
- దేశంలో ఫస్ట్ టైం కులగణనను తెలంగాణ ప్రభుత్వం చేపట్టి పూర్తి చేసింది
- టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్

హైదరాబాద్

అసెంబ్లీకి హాజరుకాని కేసీఆర్ కు ప్రతిపక్ష హోదా ఎందుకని టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. మంగళవారం అసంబలి మెడియా పాయింట్ లో మాట్లాడుతూ కీలక సమావేశాలకు అసెంబ్లీకి రాకపోతే కేసిఆర్ కు ప్రతిపక్ష నేత హోదా ఎందుకు ?- మండలి కౌన్సిల్ నుంచి బిఆర్ఎస్ నేతల వాకౌట్ తో బీసీల పట్ల చిత్త శుద్ధి ఏంటో తేలిపోయిందని విమర్శించారు. బీసీ కులగణన సర్వే చారిత్రాత్మకం - బీసీ కులగణనతో రాహుల్ గాంధీ ఆశయం నెరవేరింది- దేశంలో ఫస్ట్ టైం కులగణనను తెలంగాణ ప్రభుత్వం చేపట్టి పూర్తి చేసిందన్నారు. తెలంగాణ చరిత్రలో సరికొత్త అధ్యాయం కుల గణన సర్వేఅని తెలంగాణలో బీసీలు 50 శాతం పైగా ఉన్నారని కుల సర్వేతో వెలుగులోకి వచ్చిందన్నారుబిఆర్ఎస్ పార్టీకి బీసీని పార్టీ అధ్యక్షుడిగా నియమించే సత్తా ఉందా?- బీసీ కుల గణన పై తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలను పార్టీ పరిశీలిస్తుంది- తీన్మార్ మల్లన్న పరిధి దాటి మాట్లాడితే క్రమ శిక్షణ చర్యలు ఉంటాయి - కాంగ్రెస్ పార్టీ మాటకి కట్టుబడి కుల గణన సర్వేను పూర్తి చేసింది- బీసీల గురించి మాట్లాడే నైతిక హక్కు బిఆర్ఎస్ నేతలకు లేదన్నారు. స్థానిక, ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయడానికి బిఆర్ఎస్ - మిగతా3లో

# పేదరిక నిర్మూలనే తమ ప్రధాన ధ్యేయం

**న్యూఢిల్లీ:** రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానానికి పద్నాలుగు సార్లు సమాధానం ఇచ్చే అదృష్టాన్ని దేశ ప్రజలు తనకు ఇచ్చారని, ఇందుకు తాను ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. పార్లమెంటు బడ్జెట్ సమావేశాల్లో రాష్ట్రపతి చేసిన ప్రసంగంపై ధన్యవాద తీర్మానానికి లోక్‌సభలో ప్రధాని సమాధానమిస్తూ, రాష్ట్రపతి ప్రసంగం 'వికసిత్ భారత్' లక్ష్యంపై దేశ దృఢసంకల్పాన్ని పునరుద్ఘాటించిందని అన్నారు. రాష్ట్రపతి ప్రసంగం తమలో ఆత్మవిశ్వాసం నింపిందని, మరోసారి తమ ప్రభుత్వాన్ని ఎన్నుకున్నందుకు ప్రజలకు కృతజ్ఞతలని చెప్పారు. "మనం 2025లో ఉన్నారు. ఒకరకంగా 21వ శాతాబ్దంలో 25 శాతం ముగిసిపోయింది. 20వ శతాబ్దంలో స్వాతంత్ర్యం తరువాత, 21వ శతాబ్దంలో 25 ఏళ్లలో ఏం జరిగిందనేది కాలమే చెబుతుంది. రాష్ట్రపతి ప్రసంగాన్ని జాగ్రత్తగా గమనిస్తే, రాబోయే 25 ఏళ్లలో, వికసిత్ భారత్ దిశగా ప్రజల్లో విశ్వాసం పాదుకొలపే దిశగా పనిచేయనున్నాం. వికసిత్ భారత్ లక్ష్యాన్ని రాష్ట్రపతి ప్రసంగం ప్రతిబింబించింది. సరికొత్త ధీమాను కల్పిస్తూ, సామాన్య ప్రజానీకానికి స్ఫూర్తిగా నిలిచింది" అని మోదీ అన్నారు. రాష్ట్రపతి ప్రసంగం తమలో ఆత్మవిశ్వాసం నింపిందని అన్నారు. పేదరిక నిర్మూలనే తమ ప్రధాన ధ్యేయమనిచెప్పారు. వికసిత్ భారత్ సాధనే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యమని, ఈ క్రమంలో మధ్య తరగతి ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాల్సి ఉందని మోదీ అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా గత యూపీఏ పాలనపై విమర్శనాస్త్రాలు సంధించారు. "గత ప్రభుత్వాలు గరీబీ హఠావో అంటూ నినాదాలు మాత్రమే ఇచ్చాయి. మేం గత పదేళ్ల కాలంలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటికి తీసుకువచ్చాం. కొందరు నేతలు బంగ్లాలు కట్టుకోవడంపై దృష్టి సారించారు. మేం ప్రతి ఇంటికీ మంచి నీరు అందించడంపై దృష్టి సారించాం. దేశంలో పేదల కోసం 12 కోట్లకు పైగా మరుగుదొడ్లు కట్టించాం.

కొందరు నేతలు కేవలం పేదలతో ఫొటోలు దిగేందుకే ఉత్సాహం చూపిస్తుంటారు... పార్లమెంటులో పేదల గురించి మాట్లాడుతుంటే అదే నేతలు విసుగ్గా ముఖం పెడతారు. అప్పట్లో ఢిల్లీ నుంచి రూపాయి పంపితే గ్రామాలకు 16



పైసలే చేరుతున్నాయని ఓ ప్రధాని వాపోయారు. గతంలో ఢిల్లీ నుంచి గల్లీ వరకు ఒకే ప్రభుత్వం ఉన్నప్పటికీ అదే పరిస్థితి! కానీ ఇప్పుడు ఢిల్లీ నుంచి రూపాయి పంపితే గ్రామానికి రూపాయి చేరుతోంది. నగదు బదిలీ (డీబీటీ) ద్వారా నేరుగా ప్రజలకే సొమ్ము చేరుతోంది. ప్రజల సొమ్ము ప్రజల చేతికే అనేది మా నినాదం. డిజిటల్ టెక్నాలజీ ద్వారా పారదర్శకత పెంచాం. 10 కోట్ల నకిలీ బ్యాంకు ఖాతాలను గుర్తించి తొలగించాం. చమురులో ఇథనాల్ బ్లెండింగ్ ద్వారా విదేశీ మారకద్రవ్యాన్ని ఆదా చేశాం. గతంలో లక్షల కోట్ల అవినీతి అంటూ రోజూ వార్తలు వచ్చేవి. గత పదేళ్లుగా కేంద్ర ప్రభుత్వంపై అవినీతి ఆరోపణలు లేవు. కొందరు శీష్ మహల్ నిర్మాణం కోసం అవినీతికి పాల్పడతారు. ఎన్డీయే ప్రభుత్వం మౌలిక వసతుల కల్పనపై భారీగా వెచ్చించింది. కేంద్రంలో పదేళ్లుగా అవినీతి లేకపోవడం వల్ల ప్రజలు లాభపడ్డారు. ఆయుష్మాన్ భారత్, జన ఔషధి కేంద్రాల ఏర్పాటు వల్ల రోగులకు ఎంతో మేలు జరిగింది. ప్రజలకు రూ.12 లక్షల వరకు ఆదాయపు పన్ను మినహాయింపు ఇచ్చాం. మేం అధికారంలోకి రాకముందు ఎల్ఈడీ బల్బు ధర రూ.400 ఉండేది... మేం వచ్చాక ఎల్ఈడీ బల్బును రూ.40కే పంపిణీ చేశాం. ఎల్ఈడీ బల్బులును ప్రభుత్వం పంపిణీ చేయడం ద్వారా ప్రజలకు రూ.20 వేల కోట్లు ఆదా అయ్యాయి. గతంలో న్యూస్ పేపర్ల చూస్తే అవినీతి వార్తలు ఉండేవి... మా హయంలో ప్రతి రూపాయిని ప్రజల కోసమే ఖర్చు చేస్తున్నాం. ప్రజల డబ్బును మేం అద్దాల మేడలు నిర్మించడానికి ఉపయోగించడంలేదు. ప్రజల డబ్బును దేశాభివృద్ధికి వినియోగిస్తున్నాం. వరల్డ్ గేమింగ్ క్యాపిటల్ గా భారత్ రూపుదిద్దుకుంటోంది. మా పాలన బాగుండడం వల్లే మళ్లీ గెలుస్తున్నాం. హర్యానాలో మూడోసారి అధికారంలోకి వచ్చాం... మహారాష్ట్రలోనూ అధికారం నిలబెట్టుకున్నాం" అని మోదీ వివరించారు.

**తప్పుడు హామీలివ్వం...**

'గరీబీ హటోవా' నినాదంపై మాట్లాడుతూ. ప్రభుత్వం తప్పుడు హామీలు ఇవ్వదని, ప్రజలకు నిజమైన అభివృద్ధిని అందిస్తుందని ప్రధాని అన్నారు. ఇంతవరకూ పేదలుకు 4 లక్షల గృహాలు ఇచ్చామని, గతంలో మహిళలు బహిర్భూమి సిస్టమ్ లేక అవస్థలు పడవారని, ఎవరైతే అన్ని సౌకర్యాలు ఉన్నారో వారికి ఇలాంటి అవసరాలు అర్థం కావని పరోక్షంగా ప్రతిపక్ష కాంగ్రెస్‌కు చురకలు వేశారు. పేదల కోసం 12 కోట్లకు పైగా మరుగుదొడ్లు నిర్మించామని అన్నారు. గత ఐదు దశాబ్దాలుగా 25 లక్షల మంది ప్రజలను పేదరికం నుంచి బయటపడేశామని చెప్పారు. అంకితభావంతో పథకాలు అమలు చేసినప్పుడే ఇలాంటి మార్పు సంభవమని అన్నారు. పేదల గురించి ఉత్తుత్తి హామీలు తాము ఇవ్వమని, అభివృద్ధి చేసి చూపిస్తామని చెప్పారు. పేదలు, సామాన్య ప్రజలు, మధ్యతరగతి సవాళ్లను అవగాహన చేసుకుని, వాటిని అధిగమించేలా చేసేందుకు కట్టుబడి ఉంటామని చెప్పారు.

**రాహుల్, కేజ్రీకి కౌంటర్**

ప్రధాని తన ప్రసంగంలో రాహుల్ గాంధీ, కేజ్రీవాల్‌పై పరోక్ష విమర్శలు గుప్పించారు. రాష్ట్రపతి ప్రసంగం బోరింగ్‌గా ఉందంటూ రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను పరోక్షను ప్రస్తావిస్తూ, పేదల గుడిసెల్లో ఫోటో సెషన్లతో సరదాగా గడిపేవారికి పార్లమెంటులో పేదల గురించి మాట్లాడుతూ చేసే ప్రసంగాలు బోర్‌గానే ఉంటాయని అన్నారు. కొందరు నాయకులు విలాసవంతమైన షవర్లు కోరుకుంటారని, తమ ప్రభుత్వం మాత్రం ప్రతి ఇంటికి నీళ్లు ఇవ్వడంపై దృష్టిసారిస్తుందని కేజ్రీవాల్ విలాసవంతమైన శీష్ మహల్ (అద్దాల మేడ)పై పరోక్ష విమర్శలు గుప్పించారు. ఢిల్లీ నుంచి రూపాయి పంపితే గ్రామలకు 16 పైసలే చేరుతోందని గతంలో ఒక ప్రధాని వాపోయారని, ఢిల్లీ నుంచి గల్లీ వరకూ అప్పట్లో అదే పరిస్థితి ఉండేదని ప్రధాని అన్నారు. అయితే ఇప్పుడు ఢిల్లీ నుంచి రూపాయి పంపితే గ్రామానికి రూపాయి అందుతోందని, నగదు బదిలీతో నేరుగా ప్రజలకే సొమ్ము అందుతోందని వివరించారు.

## మాది ముగ్గురు సభ్యుల వ్యవస్థ

### ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) చేసిన ఆరోపణలను తిప్పికొట్టిన ఇసి






**న్యూఢిల్లీ :** ఎన్నికల కమిషన్ (ఇసి)ని ప్రధాన ఎన్నికల కమిషనర్ (సిఇసి) రాజీవ్ కుమార్ నడుపుతున్నారని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) చేసిన ఆరోపణలను ఇసి మంగళవారం తిప్పికొట్టింది. తమది ముగ్గురు సభ్యుల సంస్థ అని ఇసి సుస్పష్టం చేసింది. ఢిల్లీ ఎన్నికల్లో ఎన్నికల కమిషన్‌ను అపఖ్యాతి పాలుజేయడానికి ఆప్ 'పదే పదే ఉద్దేశపూర్వకంగా పాల్పడుతున్న ఒత్తిడి ఎత్తుగడలను' తాము ఉమ్మడిగా గమనించామని ఇసి తెలియజేసింది. ఇసి ఏక సభ్య సంస్థ అనే అభిప్రాయాన్ని సృష్టిస్తున్నారని కమిషన్ విమర్శించింది. 'రాజ్యాంగబద్ధమైన సంయమనం పాటించాలని తాము నిర్ణయించుకున్నామని, అటువంటి విమర్శలను తెలివిగా దిగమింగుకుంటున్నామని, అటువంటి నిందారోపణలకు ప్రభావితం కారాదని నిర్ణయించుకున్నామని ఇసి 'ఎక్స్'లో ఒక పోస్ట్‌లో తెలిపింది. బిజెపి ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనను ఇసి అలక్ష్యం చేస్తోందని ఆప్ కన్వీనర్ అర్వింద్ కేజ్రీవాల్ సహా పార్టీ అగ్ర నాయకులు ఆరోపించారు. రిటైర్‌మెంట్ అనంతర బాధ్యత స్వీకారం ఉద్దేశంతో రాజీవ్ కుమార్ బిజెపిపై చర్య తీసుకోవడం లేదని కేజ్రీవాల్ ఆరోపించారు. రాజీవ్ కుమార్ 65వ ఏట ప్రవేశించిన మీదట ఈ నెల 18న పదవీ విరమణ చేయనున్నారు. జ్ఞానేశ్ కుమార్, సుఖ్‌బీర్ సింగ్ సంధు ఇతర ఎన్నికల కమిషనర్లు. 'ఇసిఐ ఏక సభ్య సంస్థ అన్నట్లుగా ఢిల్లీ ఎన్నికల్లో ఇసిఐని అపఖ్యాతి పాలుజేయడానికి పదే పదే పాల్పడుతున్న ఒత్తిడి ఎత్తుగడలను ముగ్గురు సభ్యుల కమిషన్ ఉమ్మడిగా గమనించింది, అటువంటి విమర్శలను తెలివిగా దిగమింగుకుంటూ రాజ్యాంగబద్ధమైన సంయమనం పాటించాలని, అటువంటి నిందారోపణలకు ప్రభావితం కారాదని నిర్ణయించుకున్నాం' అని ఎన్నికల కమిషన్ తన 'ఎక్స్' పోస్ట్‌లో తెలియజేసింది. కమిషన్ ఈ విధంగా స్పందించడం అరుదు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు బుధవారం జరగనున్నాయి. ఆప్ అధికారం నిలబెట్టుకోవాలని ఆశిస్తుండగా, తదుపరి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని బిజెపి వాంఛిస్తోంది.


# కొరడా ఝళిపిస్తున్న ట్రంప్

**న్యూయార్క్ :** ట్రంప్ కెనడా, మెక్సికో, చైనా దేశాలపై అదనపు సుంకాల కొరడాను ఝళిపిస్తున్నారు. అధికారంలోకి వస్తే అక్రమ వలసలు, మత్తు పదార్థాల అక్రమ రవాణా అడ్డుకుంటానని చెప్పినట్టుగానే.. ట్రంప్ ఆ దిశగా అడుగులు వేస్తున్నారు. కెనడా, మెక్సికో దేశాల నుంచి చేసుకుంటున్న దిగుమతులపై 25% సుంకం విధిస్తూ ట్రంప్ నిర్ణయం తీసుకున్నారు.. ఓ మత్తు పదార్థం తయారీకి అవసరమైన మూడి పదార్థాన్ని చైనా సరఫరా చేస్తోందని ఆరోపిస్తూ.. ఆ దిగుమతులపై 10 శాతం మేర అదనపు సుంకం విధిస్తూ ట్రంప్ ఉత్తర్వులు జారీ చేశారు. కెనడా నుంచి దిగుమతి చేసుకునే చమురు, సహజవాయువు వంటి ఇంధన వనరులపై మాత్రం 10 శాతం సుంకం విధిస్తున్నట్టు ట్రంప్ నిర్ణయం తీసుకోవడం ప్రపంచ వ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. ఈ సుంకాలు విధించడానికి అనువుగా అమెరికాలో ఆర్థిక అత్యయిక పరిస్థితి ని ట్రంప్ ప్రకటించడం విశేషం. నిషేధిత మాదకద్రవ్యాలు అమెరికాలోకి రావడం.. వాటిని ప్రజలు వినియోగించడం వల్ల ఆరోగ్య సంక్షోభం ఏర్పడుతోందని ట్రంప్ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కృత్రిమ మత్తు పదార్థాల ను అక్రమంగా తరలిస్తున్న నేరగాళ్లకు, వాటి ముఠాలను చైనా అడుకోవడం లేదని ట్రంప్ మండిపడుతున్నారు. అందువల్లే



ఆయన వైట్ హౌస్ ద్వారా ఒక ప్రకటన విడుదల చేయించారు. ఇక మెక్సికోలో మాదకద్రవ్యాలను అక్రమంగా రవాణా చేసే ముఠాలకు ప్రభుత్వంతో సంబంధాలు ఉన్నాయని ట్రంప్ ఆరోపించడం విశేషం. మాదకద్రవ్యాల తయారీ, ముఠాలకు మెక్సికో ప్రభుత్వం సహకరిస్తుందని ట్రంప్ మండిపడుతున్నారు. అవన్నీ కూడా అమెరికాకు చేరుతున్నాయని.. మాదకద్రవ్యాలను అధికంగా తీసుకోవడం వల్ల అమెరికన్లు చనిపోతున్నారని ట్రంప్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అందువల్లే ఈ నిర్ణయం తీసుకున్నానని ట్రంప్ తన వైట్ హౌస్ ద్వారా ప్రకటించారు. మరోవైపు తనపై విధించిన సుంకాలపై మెక్సికో, చైనా కూడా ఘాటుగానే స్పందించాయి. అమెరికాపై ప్రతికార చర్యలు ఉంటాయని ప్రకటించాయి. తాము అమెరికా నుంచి దిగుమతి చేసుకునే 155 బిలియన్ డాలర్ల ఉత్పత్తులపై 25 శాతం సుంకాన్ని చూపిస్తామని కెనడా ప్రధానమంత్రి జస్టిన్ ట్రూడో ప్రకటించారు.. 30 బిలియన్ డాలర్ల ఉత్పత్తులపై వెంటనే.. మరో 125 బిలియన్ డాలర్ల ఉత్పత్తులపై 21 రోజుల తర్వాత సుంకాలు విధిస్తామని వెల్లడించారు.. ఈ లోగానే కెనడా కంపెనీలు ఉత్పత్తుల తయారీకి ప్రత్యామ్నాయాలను చూసుకోవాలని అన్నారు. ఇక మెక్సికో అధ్యక్షురాలు క్లాడియా తమ దేశ ఆర్థిక ప్రయోజనాల దృష్ట్యా ఇతర మార్గాలు కూడా వెతుక్కోవాలని.. ప్లాన్ బి అమలు చేయాలని అధికారులకు సూచించారు.. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన ఆరోపణలపై ఆమె మండిపడ్డారు. ప్రభుత్వానికి.. మాదకద్రవ్యాలను రవాణా చేసే ముఠాలతో ఎటువంటి సంబంధం లేదని ఆమె పేర్కొన్నారు.. ఇక అమెరికా తమపై విధించిన పది శాతం ఆదనపు సుంకాలను ప్రపంచ ఆరోగ్య సంస్థలో సవాల్ చేస్తామని చైనా హెచ్చరించింది. ట్రంప్ తీసుకొని నిర్ణయం డబ్ల్యూటీవో నిబంధనలను వ్యతిరేకించడమేనని మండిపడింది..

## రాహుల్ చైనా వ్యాఖ్యలపై రాజ్‌నాథ్ నిప్పులు



**న్యూఢిల్లీ:** భారత్–చైనా సరిహద్దు పరిస్థితిపై ఆర్మీ చీఫ్ చేసిన ప్రకటనపై లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ వ్యాఖ్యలు చేయడంపై కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నిప్పులు చెరిగారు. రాహుల్ పార్లమెంటు ప్రసంగంలో తప్పుడు ఆరోపణలు చేశారని మండిపడ్డారు. ఇరువైపులా ట్రెడిషనల్ పెట్రోలింగ్ డిస్ట్రబెన్స్‌పైనే ఆర్మీ చీఫ్ చెప్పారని, ఆయన చెప్పని మాటలు చెప్పినట్టుగా రాహుల్ మాట్లాడటం సరికాదని అన్నారు. "జాతీయ ప్రయోజనాలకు సంబంధించిన విషయాల్లో రాహుల్ గాంధీ బాధ్యతారహిత వ్యాఖ్యలకు పాల్పడడం విచారకరం. భారత భూభాగం ఏదైనా చైనా చేతుల్లోకి వెళ్లిందంటే అది ఆక్సాయ్ చిన్‌లోని 38,000 చదరపు కిలోమీటర్ల భూభాగం మాత్రమే. 1962 యుద్ధం తరువాత ఇది జరిగింది. 1963లో పాకిస్థాన్ చట్టవిరుద్ధంగా చైనాకు 5,180 చదరపు కిలోమీటర్ల భూమిని ధారాదత్తం చేసింది. చరిత్రపై రాహుల్ అవగాహన పెంచుకోవాలి" అని రాజ్‌నాథ్ సింగ్ సోషల్‌మీడియా పోస్ట్‌లో పేర్కొన్నారు. రాహుల్ గాంధీ రాష్ట్రపతి బడ్జెట్ ప్రసంగంపై సోమవారంనాడు జరిగిన చర్చలో పాల్గొంటూ, 'మేక్ ఇన్ ఇండియా'లో భారత్ విఫలమైందని, ఆ కారణంగానే చైనా దేశంలో తిష్టవేసుకు కూచుందని ఆరోపించారు. చైనాబలగాలు మన భూభాగంలోనే ఉన్నాయనే విషయాన్ని ప్రధాని మోదీ ఖండించారని, దీనిపై ఆర్మీ చీఫ్ మాత్రం వాస్తవం మాట్లాడారని అన్నారు. చైనా బలగాలు మన భూభాగంలోనే ఉన్నాయని ఆర్మీ చీఫ్ చెప్పినట్టు రాహుల్ పేర్కొన్నారు. తయారీ రంగంలో భారత్ వెనుకబడటం వల్ల చైనా వస్తువులు దేశంలోకి వస్తున్నాయని అన్నారు. ఉత్పత్తిరంగంపై భారత్ పూర్తి స్థాయి దృష్టిసారించాలని పేర్కొన్నారు.

## వాళ్లను పంపేందుకు ముహూర్తం కావాలా?

### అస్సాం ప్రభుత్వంపై సుప్రీం సీరియస్


అక్రమ వలసదారులపై అమెరికా ఉక్కుపాదం మోపి వారివారి దేశాలకు వెనక్కి పంపుతుంటే.. భారత్‌లో మాత్రం అందుకు పూర్తి భిన్నమైన పరిస్థితి నెలకొంది. అక్రమంగా భారత్‌లో చొరబడి నివసిస్తున్నవారిని వెనక్కి పంపకుండా కాలయాపన చేస్తున్న అస్సాం ప్రభుత్వంపై ఏకంగా సర్వోన్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. అమెరికాలో వీసా గడువు ముగిసిన తర్వాత కూడా అక్కడే ఉంటున్నవారితో పాటు అక్రమ మార్గాల్లో ఆ దేశంలోకి చొరబడి స్థానిక అమెరికన్ల అవకాశాలను కొల్లగొడుతున్నవారు లక్షల సంఖ్యలో ఉన్నారు. వారందరినీ వెనక్కి పంపి స్థానిక అమెరికన్లకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తానంటూ ఎన్నికల కు ముందు హామీ ఇచ్చిన ట్రంప్, అధికారంలోకి వచ్చిన మర్నాటి నుంచే ఏరివేత కార్యక్రమం చేపట్టారు. అలా ఆ దేశంలో అక్రమంగా నివసిస్తున్నవారిలో సుమారు 18,000 మంది భారతీయులు ఉన్నారని అమెరికన్ ప్రభుత్వ సంస్థలు గుర్తించాయి. వారందరినీ డిటెన్షన్ సెంటర్లలో పెట్టిన అమెరికా, 205 మందిని మిలటరీ విమానం సీ–17లో ఎక్కించి భారత్‌కు వెనక్కి పంపించింది. టెక్సాస్ నుంచి బయలుదేరిన ఆ విమానం భారత్‌లోని అమృత్‌సర్ చేరుకుంది. నిజానికి భారతీయులను ప్రపంచవ్యాప్తంగా "మోస్ట్ యాక్సెప్టబుల్ కమ్యూనిటీ"గా చెబుతుంటారు. అంటే ఏ దేశానికి వెళ్లినా సరే.. భారతీయులు అక్కడి సంస్కృతి, సాంప్రదాయాలను, చట్టాలను గౌరవిస్తూ.. తమ సంస్కృతిని సైతం కాపాడుకుంటూ జీవనం గడుపుతుంటారు. భారతీయుల కారణంగా స్థానికంగా ఆయా దేశాల్లోని యువతకు ఉపాధి అవకాశాలు తగ్గుతాయి తప్ప శాంతిభద్రతల పరంగా ఎన్నడూ విఘాతం కల్గించిన దాఖలాలు లేవు.

# మహాకుంభ్ మృతుల లెక్కలు దాచిపెడుతున్నారు

**న్యూఢిల్లీ:** మహాకుంభ్ మేళాలో ఇటీవల జరిగిన తొక్కిసలాట ఘటనలో మృతుల లెక్కలను దాచిపెడుతున్నారని సమాజ్‌వాదీ పార్టీ చీఫ్, ఎంపీ అఖిలేష్ యాదవ్ బీజేపీ ప్రభుత్వంపై ఆరోపణలు గుప్పించారు. తొక్కిసలా టలో చనిపోయిన వారి అసలైన లెక్కను బయటపెట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్రపతి బడ్జెట్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపేందుకు లోక్‌సభలో మంగళవారం నాడు జరిగిన చర్చలో అఖిలేష్ మాట్లాడుతూ, మహాకుంభ్ ఏర్పాట్లపై మాట్లాడానికి బదులుగా ఆ ఆవెంట్‌ను ప్రచారం చేసుకునేందుకు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం బీజీగా ఉందన్నారు. 100 కోట్ల మంది భక్తులకు అవసరమైన ఏర్పాట్లు చేశామని బీజేపీ ప్రభుత్వం చెబుతున్నప్పటికీ అమృత్‌స్నాన్ సకాలంలో నిర్వహించడంలో విఫలమైందని, తొలిసారి అమృత్ స్నాన్ సంప్రదాయం దెబ్బతిందని అన్నారు. మహాకుంభ్‌లో జరిగిన తొక్కిసలాట దుర్ఘటనపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని, అసలు లెక్కల్ని ప్రభుత్వం తొక్కిపెట్టిందని అఖిలేష్ అన్నారు. సాక్ష్యాలను ధ్వంసం చేసేందుకు జేసీబీలను ప్రభుత్వం ఉపయోగించిందని ఆరోపించారు. మహాకుంభ్ యాత్రకు వచ్చిన కుటుంబాలకు తమ ప్రియతములను కోల్పోయి మృతదేహాలతో వెనక్కి వెళ్లాల్సి వచ్చిందన్నారు. ప్రధాని, రాష్ట్రపతి సంతాపం తెలిపిన తర్వాత 17 గంటలకు ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి సంతాపం తెలిపారని, ఘటన జరిగినట్టు అంగీకరించారని అన్నారు.

ఆర్మీకి అప్పగించండి..

మహాకుంభ్ భద్రతా ఏర్పాట్లను ఆర్మీకి అప్పగించాలని




అఖిలేష్ యాదవ్ డిమాండ్ చేశారు. డబుల్ ఇంజన్ ప్రభుత్వం (బీజేపీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు) ఒకదానితో మరొకటి ఢీకొన్నాయని విమర్శించారు. కుంభమేళా మృతుల సంఖ్య, క్షతగాత్రులకు అందించిన వైద్యం, రవాణా వంటి వివరాలను పార్లమెంటుకు సమర్పించాలని, ఘటనకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని డబుల్ ఇంజన్ ప్రభుత్వాన్ని కోరుతున్నామని అన్నారు.

చైనా ప్రస్తావన

భారత భూభాగాన్ని చైనా ఆక్రమించుకుందని, ఈ విషయం ప్రతి ఒక్కరికీ తెలుసునని అఖిలేష్ అన్నారు. "మనం మన భూమిని కోల్పోయాం. చైనా మన భూములను, మార్కెట్‌ను కొల్లగొట్టింది" అని ఆయన ఆరోపించారు. ఉత్తరప్రదేశ్‌కు మెట్రో రైలు ఇవ్వడాన్ని ఆయన ప్రశంసిస్తూనే, రాష్ట్రానికి మెట్రో రైలు తెచ్చిన ఘటన సమాజ్‌వాదీ ప్రభుత్వానిదేనని అన్నారు.

## రూపాయికి ఏమైంది




**ముంబై :** అమెరికన్ డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి చారిత్రాత్మక క్షీణతను చవి చూసింది, మొదటిసారిగా రూ. 87 స్థాయికి పైగా పతనమైంది. కరెన్సీ మార్కెట్ ప్రారంభంలో, డాలర్‌తో రూపాయి 42 పైసల పతనంతో 87.06 వద్ద ప్రారంభమైంది. ట్రేడింగ్ ప్రారంభమైన 10 నిమిషాల్లోనే ఆ నష్టం 55 పైసలకు చేరింది. ఈ భారీ పతనం కారణంగా, యూఎస్ డాలర్‌తో భారత రూపాయి మారకం విలువ రూ. 87.16 కు పడిపోయింది. రూపాయి పతనానికి కారణం డాలర్ ఇండెక్స్ బలపడడం. ఇది, డాలర్‌తో ట్రేడ్ చేసే కరెన్సీలపై ప్రభావం చూపించింది. అమెరికా విధించిన సుంకాలు డాలర్ ఆకర్షణను పెంచాయి, ఫలితంగా దీనికి వ్యతిరేకంగా పని చేసే అన్ని కరెన్సీలలో క్షీణత కనిపించింది. ముఖ్యంగా, వర్ధమాన దేశాలకు అమెరికా నుంచి వస్తున్న సంకేతాలు, భారత కరెన్సీ రూపాయిని బలహీనపరిచేలా పని చేస్తున్నాయి. కరెన్సీ మార్కెట్ ప్రారంభ ట్రేడింగ్‌లో కనిపించిన బలహీనత జూ డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువను 87.16 కనిష్ట స్థాయి వద్దకు పడిదోసింది. ఈ పతనం ఇంకా కొనసాగే సూచనలు కనిపిస్తున్నాయి. రూపాయి పతనం వల్ల భారతీయ ఎగుమతి కంపెనీలు, ముఖ్యంగా ఐటీ కంపెనీలపై సానుకూల ప్రభావం పడుతోంది, విప్రో షేర్లు లాభపడుతున్నట్లు కనిపిస్తోంది. ఐటీ కంపెనీలకు డాలర్లలో ఆదాయం వస్తుంది కాబట్టి, డాలర్ బలం ప్రభావంతో మన దేశంలోని ఐటీ కంపెనీల ఆదాయం రూపాయలలో చూస్తే పెరుగుతుంది. భారతీయ స్టాక్ మార్కెట్ ఈ రోజు బ్యాడ్ స్టార్టింగ్ చూసింది. ప్రధాన సూచీలు బిఎస్ఇ సెన్సెక్స్ ఎ బిఎస్ఇ నిఫ్టీ భారీ క్షీణతతో ప్రారంభమయ్యాయి. బీఎస్ఇ సెన్సెక్స్ 442.02 పాయింట్లు లేదా 0.57 శాతం పతనంతో 77,063 వద్ద ప్రారంభమైంది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 162.80 పాయింట్లు లేదా 0.69 శాతం క్షీణతతో 23,319 స్థాయి వద్ద ట్రేడింగ్ ప్రారంభించింది. తొలి సెషన్‌లో ఈ నష్టాలు మరింత పెరిగాయి. ఉదయం 10.37 గంటల సమయానికి బీఎస్ఇ సెన్సెక్స్ 561.40 పాయింట్లు లేదా 0.72 శాతం జారిపోయి 76,944.56 వద్ద ఉంది. ప్రారంభమైంది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 209.20 పాయింట్లు లేదా 0.89 శాతం క్షీణించి 23,272.95 వద్ద ట్రేడయింది.

# రాజకీయాల్లో, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం సీట్లు

-మొదటిపేజీ తరువాయి

పెరిగిందని ఆయన వివరించారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశం కొనసాగుతోంది. కులగణన, ఎస్సీ వర్గీకరణ నివేదికలపై చర్చ మొదలైంది. సామాజిక, ఆర్థిక సర్వే నివేదికలు ఉభయసభల ముందుకు తీసుకొచ్చింది ప్రభుత్వం. కుల-సర్వే 2024 నివేదికను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..దేశంలో బలహీనవర్గాలకు సంబంధించి ఇప్పటి వరకు సహేతుకమైన సమాచారం లేదని, దీంతో రిజర్వేషన్లు అమలు చేసే క్రమంలో ఇబ్బందులు తలెత్తుతున్న పరిస్థితి ఉందన్నారు. 1931 తరువాత భారతదేశంలో ఇప్పటి వరకు బలహీన వర్గాల సంఖ్య ఎంతో తేల్చలేదని అన్నారు. జనాభా లెక్కల్లోనూ బలహీనవర్గాల లెక్కలు పొందుపరచలేదని, అందుకే భారత్ జోడో యాత్ర సందర్భంగా రాహుల్ గాంధీ రాష్ట్రంలో కులగణన చేస్తామని మాట ఇచ్చారని గుర్తు చేశారు. ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కులగణనపై అసెంబ్లీలో తీర్మానం చేశామన్నారు. కులగణన ప్రక్రియను పూర్తి చేసి ఇవాళ నివేదికను సభలో ప్రవేశపెట్టామని అన్నారు. ప్రతీ గ్రామంలో, తండాల్లో ఎన్యూమరేటర్లు పకడ్బందీగా వివరాలు సేకరించారని, ప్రతీ 150 ఇండ్లను ఒక యూనిట్ గా గుర్తించి ఎన్యూమరేటర్లను కేటాయించి వివరాలు సేకరించామన్నారు.కులగణన కోసం రాష్ట్రంలో 76 వేల మంది డేటా ఎంట్రీ ఆపరేటర్లు 36 రోజులు కష్టపడి ఈ నివేదికను రూపొందించారని, రూ.160 కోట్లు ఖర్చుచేసి ఒక నిర్దిష్టమైన పకడ్బందీ నివేదిక రూపొందించామని పేర్కొన్నారు. పూర్తిస్థాయి చట్టబద్ధత కల్పించేందుకు కేబినెట్ ఆమోదం తరువాత సభలో ప్రవేశపెట్టామన్నారు. 56 శాతం ఉన్న బీసీలకు సముచిత గౌరవం కల్పించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నామని, దేశానికి ఆదర్శంగా నిలిచేలా నివేదికను రూపొందించడానికి కృషి చేసిన అందరికీ అభినందనలు తెలియజేస్తున్నానని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. సర్వే నివేదికలో జనాభా లెక్కలలపై తేడాలు ఉన్నాయన్నారు. రాష్ట్రంలో బీసీల జనాభా కోటి 64 లక్షల 9 వేలు ఉన్నట్లు నివేదిక ద్వారా తెలుస్తోంది. సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం బీసీ జనాభా 51 శాతం ఉందన్నారు. శాస్త్రీయంగా చేసిన సర్వే ప్రకారం బీసీ జనాభా పెరిగినట్లు తేలిందని సీఎం రేవంత్ అన్నారు.అసెంబ్లీలో కులగణన సర్వే నివేదికను ప్రవేశ పెట్టిన సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజా ప్రతినిధిగా కులగణన సర్వే వివరాలను నివేదిక రూపంలో సభలో ప్రకటించే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఇదొక చారిత్రాత్మకమైన సందర్భమని సీఎం అన్నారు. వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం కులగణన సర్వే చేపట్టామని, రాష్ట్రంలో 66 లక్షల 99 వేల 602 కుటుంబాల సమాచారాన్ని సర్వే ద్వారా సేకరించామన్నారు.మొత్తం తెలంగాణలో 96.9 శాతం సర్వే పూర్తి చేశామని, డేటా ఎంట్రీ పూర్తి చేయడానికి 36 రోజులు పట్టిందన్నారు. తమ ఏడాది పాలనలో సర్వేలు విజయవంతంగా పూర్తి చేసి,



యావత్ దేశం తమ వైపు చూసేలా సర్వేను నిర్వహించామన్నారు. రాష్ట్రంలో ఎస్సీలు 17.43 శాతం, ఎస్టీలు 10.45 శాతం, బీసీలు 46.25 శాతం, ముస్లిం మైనారిటీల్లో బీసీలు 10.08 శాతం, ముస్లింలతో సహా మొత్తం ఓసీలు 15.79 శాతం ఉన్నట్లు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు.దేశంలో బలహీన వర్గాలకు సంబంధించి ఇప్పటివరకు సహేతుకమైన సమాచారం లేదని, దీనితో రిజర్వేషన్లు అమలు చేసే క్రమంలో ఎన్నో ఇబ్బందులు కలిగే పరిస్థితి ఉందన్నారు. 1931 తర్వాత భారత దేశంలో ఇప్పటివరకు బలహీన వర్గాల సంఖ్య ఎంతో తేల్చలేదని, అందుకే భారత్ జోడోయాత్ర సందర్భంగా రాహుల్ గాంధీ తెలంగాణలో పర్యటించిన సమయంలో రాష్ట్రంలో కులగణన చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కులగణన పై అసెంబ్లీలో తీర్మానం చేసి, సర్వే ప్రక్రియను కూడా విజయవంతంగా పూర్తి చేయడమే కాక నేడు నివేదికను సభలో ప్రవేశపెట్టామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నివేదికను సభలో ప్రవేశపెట్టినట్లు ప్రకటించగానే సభ్యులు బల్లలు చరుస్తూ హర్షం వ్యక్తం చేశారు.ఇక సర్వేలో పాల్గొన్న సిబ్బంది గురించి సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి గ్రామంలో తండాల్లో ఎన్యుమరేటర్లు పకడ్బందీగా వివరాలను సేకరించారన్నారు. ప్రతి 150 ఇళ్లను ఒక యూనిట్ గా గుర్తించి ఎన్యుమరేటర్లను కేటాయించి వివరాలు సేకరించామని తెలిపారు. 76,000 మంది డేటా ఎంట్రీ ఆపరేటర్లు, 36 రోజులు కష్టపడి ఈ నివేదికన రూపొందించారని, ఇందుకు రూ.160 కోట్లు ఖర్చు చేసి నిర్దిష్టమైన పకడ్బందీ నివేదిక రూపొందించినట్లు ప్రకటించారు. గత ప్రభుత్వం అటెండర్లతో కూడా సర్వే చేయించిందని ముఖ్యమంత్రి విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వేను ఎందుకు గోప్యంగా ఉంచిందో చెప్పాలని ఆయన ప్రశ్నించారు. ఆ సర్వేను నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీలో ఎందుకు ప్రవేశపెట్టలేదని నిలదీశారు. గత ప్రభుత్వ సర్వేతో పోల్చితే తాము చేపట్టిన కుల సర్వేలో ఎస్సీ, ఎస్టీ, బీసీల శాతం పెరిగిందని ఆయన పేర్కొన్నారు.

**ఎస్సీ వర్గీకరణపై ముఖ్యమంత్రి ప్రకటన**

ఎస్సీ వర్గీకరణ కమిషన్ సారాంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటన చేశారు. ఎస్సీలలో మొత్తం 59 ఉపకులాలను వర్గీకరణ కమిషన్ గుర్తించిందని ఆయన తెలిపారు. ఎస్సీలను మూడు గ్రూపులుగా వర్గీకరించాలని కమిషన్ సిఫార్సు చేసిందని ఆయన చెప్పారు. ఎస్సీ కులాలను గ్రూప్ 1, 2, 3లుగా వర్గీకరించాలని సిఫార్సు చేసిందని, మొత్తం 15 శాతం ఎస్సీ రిజర్వేషన్‌ను ఈ మూడు గ్రూపులకు పంచుతూ సిఫార్సు చేసినట్లు ఆయన వెల్లడించారు. గ్రూప్-1లోని 15 ఉపకులాలకు 1 శాతం, గ్రూప్-2లోని 18 ఉపకులాలకు 9 శాతం, గ్రూప్-3లోని 26 ఎస్సీ ఉపకులాలకు 5 శాతం రిజర్వేషన్‌ను కమిషన్ సిఫార్సు చేసిందని ఆయన తెలిపారు. గ్రూప్-1లోని 15 ఎస్సీ ఉపకులాల జనాభా 3.288 శాతం, గ్రూప్-2లోని 18 ఎస్సీ ఉపకులాల జనాభా 62.748 శాతం, గ్రూప్-3లోని 26 ఎస్సీ ఉపకులాల జనాభా 33.963 శాతం ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు.

పూర్తిస్థాయి చట్టబద్ధత కల్పించేందుకు కేబినెట్ ఆమోదం తర్వాత సభలో ప్రవేశపెట్టామని, 56% ఉన్న బీసీలకు తగిన గౌరవం కల్పించేందుకు తాము ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. దేశానికి ఆదర్శంగా నిలిచేలా నివేదికను రూపొందించడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేస్తున్నానని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.తెలంగాణలో చేపట్టిన కులగణన సర్వేలో కేసీఆర్,కేటీఆర్, హరీష్ రావు, పద్మారావు, డీకే అరుణ పాల్గొనలేదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. భూముల వివరాలు చెప్పాల్సి వస్తుందనే కేసీఆర్ కుటుంబం సర్వేలో పాల్గొనలేదన్నారు. బీఆర్ఎస్ చేసిన సమగ్ర కుటుంబ సర్వే అధికారిక డాక్యుమెంట్ అయితే నివేదికను ఎందుకు కేబినెట్ లో పెట్టలేదని ప్రశ్నించారు. అలాగే అసెంబ్లీలో ఎందుకు పెట్టలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీలకు సీట్లు ఇవ్వడానికి సిద్ధంగా ఉందని, బీజేపీ, బీఆరెస్ లు సిద్ధమా? అని సవాల్ విసిరారు.

సర్వేలో కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు వివరాలు ఇవ్వలేదు!: అసెంబ్లీలో రేవంత్ రెడ్డి

కుల గణన సర్వేపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో కీలక వ్యాఖ్యలు చేశారు. మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేత కేసీఆర్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీశ్ రావు సహా పలువురు బీఆర్ఎస్ నేతలు కుల గణన సర్వేలో పాల్గొనలేదని ఆయన విమర్శించారు. అసెంబ్లీలో సామాజిక, ఆర్థిక, కుల గణనపై చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, బీఆర్ఎస్ నేతలు సర్వేలో ఎందుకు పాల్గొనలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. సర్వేలో పాల్గొనని వారికి ఈ సభలో మాట్లాడే అవకాశం ఇవ్వవద్దని సభాపతికి ఆయన విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా ఎమ్మెల్యేలు పద్మారావు, పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మహబూబ్ నగర్ బీజేపీ ఎంపీ డీకే అరుణ కూడా సర్వేలో పాల్గొనలేదని రేవంత్ రెడ్డి తెలిపారు. సర్వే ఫారంలో భూముల వివరాలు అడిగే కాలమ్ ఉన్నప్పటికీ ఎవరూ సమాచారం ఇవ్వలేదని ఆయన పేర్కొన్నారు. భూముల వివరాలు అడిగితే కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు భయపడి సర్వేలో పాల్గొనలేదని ముఖ్యమంత్రి ఆరోపించారు.

## ఫిరాయింపు ఎమ్మెల్యేల ఎపిసోడ్‌లో కీలక పరిణామం

-మొదటిపేజీ తరువాయి

ఈ నోటీసులు ఇచ్చారు. అయితే వివరణ ఇచ్చేందుకు సమయం కావాలని నోటీసులు అందుకున్న ఎమ్మెల్యేలు కోరారు. 2024 మేలో జరిగిన పార్లమెంటు ఎన్నికల సమయంలో బీఆర్ఎస్‌కు చెందిన 10 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. దానం నాగేందర్, కడియం శ్రీహరి, కాలే యాదయ్య, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, తెల్లం వెంకట్రావు, పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఎం సంజయ్ కుమార్, ప్రకాశ్ గౌడ్, గూడెం మహిపాల్ రెడ్డి, అరికెపూడి గాంధీ కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. దీంతో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని అసెంబ్లీ స్పీకర్‌కు బీఆర్ఎస్ పార్టీ ఫిర్యాదు చేసింది. అయితే స్పీకర్ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ఆయనకు తగిన ఆదేశాలివ్వాలని కోరుతూ హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో బీఆర్ఎస్ పిటిషన్ దాఖలు చేసింది. ఇటీవలే బీఆర్ఎస్ పిటిషన్‌పై విచారించిన సుప్రీంకోర్టు.. తగిన సమయం అంటే ఎంత అంటూ ప్రశ్నించింది. నిర్దిష్ట సమయం చెప్పాలంటూ శాసనసభ కార్యదర్శిని ఆదేశించింది. ఈ నేపథ్యంలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు అసెంబ్లీ సెక్రెటరీ నరసింహా చార్యులు నోటీసులు ఇచ్చారు.

అయితే బీఆర్ఎస్ నుంచి గెలిచి పార్టీ మారిన ఏడుగురు ఎమ్మెల్యేలకు సుప్రీంకోర్టు సోమవారం నోటీసులు జారీచేసింది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, కాలె యాదయ్య, టీ ప్రకాశ్‌గౌడ్, అరికెపూడి గాంధీ, గూడెం మహిపాల్‌రెడ్డి, ఎం సంజయ్‌కుమార్‌పై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై సోమవారం జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ వినోద్‌చంద్రన్‌తో కూడిన ధర్మాసనం విచారించింది. అనంతరం ఆ ఎమ్మెల్యేలకు నోటీసులు పంపింది.

ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావుపై అనర్హత వేటు వేయాలని గతంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను, తాజాగా కేటీఆర్ దాఖలు చేసిన పిటిషన్‌ను కలిపి విచారిస్తామని ధర్మాసనం తెలిపింది. ఈ పిటిషన్లను తెలంగాణ స్పీకర్ తరపు న్యాయవాది ముకుల్ రోహత్గీకి అందజేయాలని ఆదేశించింది. తదుపరి విచారణను ఈ నెల 10వ తేదీకి వాయిదా వేసింది.

## తెలంగాణ సచివాలయానికి బెదిరింపు కాల్స్.. నిందితుడు ఎవరంటే..

**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్ర సచివాలయానికి గుర్తుతెలియని దుండగుడు ఫోన్ చేసి బెదిరింపులకు దిగడం తీవ్ర కలకలం రేపుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్యాలయంలో అర్జీలు, ఫిర్యాదుల విభాగానికి ఓ దుండగుడు ఫోన్ చేశాడు. అనంతరం ఉద్యోగులు, సిబ్బందిపై బెదిరింపులకు దిగాడు. మూడ్రోజులుగా ఇదే విధంగా కాల్స్ చేస్తూ ఉద్యోగులను భయపెట్టే ప్రయత్నం చేస్తున్నాడు. సీఎంవో కార్యాలయం ఫిర్యాదు మేరకు ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. సాంకేతికత సహాయంతో నిందితుడి నంబర్ ట్రేస్ చేశారు. అనంతరం దుండగుడు ఉన్న ప్రాంతానికి వెళ్లి అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. ఫోన్ చేయడానికి గల కారణాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు. నిందితుడే ఫోన్ చేశాడా? అతని వెనక మరెవరైనా ఉన్నారా?, ఫోన్ చేయడానికి గల కారణాలు ఏంటి? అనే కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. కాగా, తెలంగాణ సచివాలయంలో భద్రతా వైఫల్యం తీవ్ర చర్చనీయాంశం అవుతోంది. ఇటీవల నకిలీ ఐడీ కార్డుతో ఓ వ్యక్తి సచివాలయంలో హల్‌చల్ చేశాడు. రెవెన్యూ శాఖలో జూనియర్ అసిస్టెంట్‌గా ఖమ్మం జిల్లాకు చెందిన భాస్కర్ రావు ఫేక్ ఐడీ కార్డు సృష్టించుకున్నాడు. అనంతరం సచివాలయంలోకి అక్రమంగా ప్రవేశించి దందాలు మొదలుపెట్టాడు. అతని కదలికలు అనుమానాస్పదంగా ఉండడంతో సెక్రటేరియట్ సీఎస్‌వో దేవిదాస్ ఆదేశాల మేరకు ఇంటెలిజెన్స్ సిబ్బంది అతనిపై నిఘాపెట్టారు. భాస్కర్ రావును నకిలీ ఉద్యోగిగా గుర్తించిన ఎస్పీఎఫ్ ఇంటెలిజెన్స్ ఏఎస్ఐ యూసుఫ్, హెడ్ కానిస్టేబుల్ ఆంజనేయులు అతన్ని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడికి నకిలీ ఐడీ కార్డు తయారు చేసింది మైనార్టీ డిపార్ట్‌మెంట్ సెక్షన్ ఆఫీసర్ ప్రశాంత్ డ్రైవర్ రవిగా తేల్చారు. అనంతరం అతన్ని సైతం అదుపులోకి తీసుకున్నారు. కాగా, ఈ ఘటనలు సచివాలయ భద్రతపై ఆందోళనలు రేకెత్తిస్తున్నాయి.

## అసెంబ్లీకి హాజరుకాని కేసీఆర్‌కు ప్రతిపక్ష హోదా ఎందుకు..




-మొదటిపేజీ తరువాయి

పార్టీకి అభ్యర్థులు కరువు- బిఆర్ఎస్ పార్టీలో కేటీఆర్- కవిత- హరీష్ మధ్య వార్ పిక్స్ కి చేరింది- బిఆర్ఎస్ లో మూడు ముక్కలాట నడుస్తోంది- సోషల్ మీడియాలో కేటీఆర్ - కవిత అనుచరుల సోషల్ వార్ నడుస్తోంది- కులగణన పై శాసనమండలిలో జరిగే చర్చలో కవిత మాట్లాడకుండా కేటీఆర్ పకడ్బందీ స్కెచ్ వేశాడని, కుల గణన పై హరీష్ రావు ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు. - బీజేపీ కి బీసీల పట్ల చిత్త శుద్ధి ఉంటే దేశ వ్యాప్తంగా కుల గణన చేపట్టాలి- దేశంలో ఫస్ట్ టైం కులగణనను తెలంగాణ ప్రభుత్వం చేపట్టి పూర్తి చేసింది- తెలంగాణ ప్రభుత్వం సంకల్ప బలంతో కులగణన సర్వేను పూర్తి చేసిందని,- కుల సర్వేలో పాల్గొన్న అధికారులకు , ప్రభుత్వ యంత్రాంగానికి , సబ్ కమిటీకి, కాంగ్రెస్ శ్రేణులకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. కుల నివేదిక అంశాలను కులంకూషంగా చర్చించి క్యాబినేట్ సబ్ కమిట్ నిర్ణయం తీసుకుంటుంది - కాంగ్రెస్ పార్టీతోనే బీసీలకు న్యాయం - తెలంగాణలో బీసీ జనాభా 46.25 శాతంగా ఉన్నట్లు సర్వేలో తేలింది- ఎన్నికల ముందు హామీ ఇచ్చినట్టే కులగణన సర్వే చేశాం- కుల సర్వేలో అనుమానాలు ఉంటే ప్రభుత్వ దృష్టికి తీసుకు రావాలని కోరారు.

## తీన్మార్ మల్లన్నకు షాక్.. డీజీపీకి ఫిర్యాదు చేసిన రెడ్డి సంఘం నేతలు..

**హైదరాబాద్:** కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై రెడ్డి సంఘాల నేతలు మండిపడుతున్నారు. తమ కులాన్ని దూషించడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అతనిపై వెంటనే చర్యలు తీసుకోవాలంటూ డిమాండ్ చేస్తున్నారు. ఫిబ్రవరి 28న వరంగల్ వేదికగా బీసీ సభను తీన్మార్ మల్లన్న నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా ఆయన రెడ్డి కులంపై తీవ్ర వ్యాఖ్యలు చేశారని, కుక్కలతో పోలుస్తూ దూషించారని ఆరోపణలు వస్తున్నాయి. మల్లన్న వ్యాఖ్యలపై రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రెడ్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రెడ్డి కులాన్ని కించపరిచేలా దూషించారని, అతనిపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ వ్యాప్తంగా పలు పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేస్తున్నారు. ఈ మేరకు ఇప్పటికే హైదరాబాద్ ఉప్పల్ పోలీసులకు రెడ్డి మహిళా సంఘం నేతలు ఫిర్యాదు చేయగా.. నేడు(మంగళవారం) డీజీపీ జితేందర్ రెడ్డిని కలిసిన రెడ్డి సంఘం నేతలు మల్లన్నపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం దీనిపై వెంటనే స్పందించాలని కోరారు. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని ఆ సంఘం నేతలు డిమాండ్ చేశారు. తెలంగాణ రెడ్డి కులానికి మల్లన్న క్షమాపణలు చెప్పాలని, చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని హెచ్చరిస్తున్నారు.

# కులాల లెక్కల ప్రకారమే ప్రభుత్వ పథకాలు

**హైదరాబాద్ :** 1931 కి స్వాతంత్ర్యం కి ముందు కుల సర్వే జరిగింది స్వాతంత్ర్యం తరువాత మళ్ళీ కుల సర్వే జరగలేదు బలహీన వర్గాలకు మేమెంతో మాకంత ఉండాలని సమాచారం కులాల లెక్కలు లేక దాని ప్రకారమే ప్రభుత్వ పథకాల వచ్చేవి. భారత్ జోడో యాత్ర లో మా నాయకుడు రాహుల్ గాంధీ దేశం మొత్తం తిరిగినప్పుడు చాలా వర్గాలకు ప్రాతినిధ్యం లేదు వారికి అవకాశాలు రావాలంటే ఎవరేంతో వారికి తెలవల్సిందే అని ఎన్నికల్లో చెప్పడం జరిగింది టిపీసీసీ పక్షాన మేనిఫెస్టో కమిటీ చైర్మన్ శ్రీధర్ బాబు కామారెడ్డి డిక్లరేషన్ బీసీ డిక్లరేషన్ కి చైర్మన్ గా ఉన్నాను బలహీన వర్గాలపై స్పష్టంగా మా విధానం చెప్పడం జరిగింది.. ఇచ్చిన మాటకు మా ప్రభుత్వం కట్టుబడి ఉంది మంగళవారం క్యాబినెట్ సమావేశం జరిగింది.16 న శాసన సభలో తీర్మానం చేసుకున్నాం పార్లమెంట్ ఎన్నికల తర్వాత చీఫ్ సెక్రటరీ ఆధ్వర్యంలో ప్లానింగ్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఈ సర్వే జరిగింది లక్ష మంది ప్రభుత్వం ఉద్యోగులతో ఈ సర్వే చేసి సమాచారాన్ని సెకరించాం. 1931 నుండి సమాచారం లేదు బలహీన వర్గాలకు సంబంధించి మీరు ఇంకా న్యాయం చేయాలనుకుంటే సలహాలు సూచనలు చెప్పండి. బలహీన వర్గాల శాఖ మంత్రిగా వాటన్నిటిని బలహీన వర్గాల అభివృద్ధికి తీసుకుపోతాం ప్రతిదీ రాజకీయం చేసినట్టు బలహీన వర్గాల ఆకాంక్షలను రాజకీయం చేయకండి తెలంగాణ అన్ని జిల్లాలో స్వేచ్ఛగా తమ ఆకాంక్ష ముందుకు తీసుకుపోవాలి ఈ సమాచారాన్ని తీసుకొని భవిషత్ లో ఆయా వర్గాలకు న్యాయం చేయడానికి ఉపయోగపడతుంది. బలహీన వర్గాల అభివృద్ధికి ఈ రోజు నుండి శకం ప్రారంభమైంది తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న సమాచార సేకరణ దేశానికి రోల్ మోడల్ తెలంగాణ దేశానికి దిక్సూచి రాహుల్ గాంధీ పార్లమెంటు లో తెలంగాణ ప్రభుత్వం చేసిన



సమగ్ర కుల సర్వే ప్రజా ప్రతినిధులకు గౌరవం అన్నారు. నివేదిక వచ్చిన తరువాత ముందుకు పోవడానికి రోడ్ మ్యాప్ తీసుకుపోవడానికి సభలో చర్చించుకొని భవిషత్ లో అందరికి మార్గదర్శకత్వం దొరుకుతుంది. తెలంగాణ వ్యాప్తంగా ఎదురు చూస్తున్న బలహీన వర్గాలకు ఒక అవకాశం దొరుకుతుంది 1986 లో మురలీధర్ రావు కమిషన్ వచ్చినప్పుడు విద్యార్థి నాయకుడిగా, మాజీమంత్రి గంగుల కమలాకర్, కేంద్ర మంత్రి బండి సంజయ్ కమిషన్ ఉద్యమంలో పాల్గొని నిలదీసినం, బావి తరాలకు న్యాయం జరగడానికి బలహీన వర్గాలకు న్యాయం జరగడానికి మా ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం జీవితంలో నాకు గొప్ప కార్యక్రమం మా నాయకుడు రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి, కమిటీ చైర్మన్ గా మార్గదర్శకత్వం చేసిన ఉత్తమ్ కుమార్ రెడ్డి, సహచర మంత్రులు రాజకీయ పార్టీల నాయకులకు బలహీన వర్గాల శాఖ మంత్రిగా ధన్యవాదాలు తెలుపుతున్న. ఇప్పటి వరకు లెక్కలే లేవు లెక్కలు తక్కువ ఎలా వస్తాయి ఇప్పుడు జరిగిన లెక్కలు కొలమానం భవిష్యత్ లో మరోసారి సర్వే జరిగినప్పుడు మార్పు కనిపిస్తుంది. ప్రతి ఇంటికి వెళ్లి సహకరించిన సహకరించక పోయిన వారు ఇంటికి వెళ్లి స్వచ్ఛందంగా సమాచారాన్ని సేకరించాం. నివేదిక సబ్ కమిటీకి సమర్పించారు సబ్ కమిటీ లో చర్చించి కేబినెట్ లో పెట్టింది. బలహీన వర్గాలకు న్యాయం జరగడానికి కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధి తో పనిచేస్తుంది 2011 జనాభా లెక్కల్లో ఆనాడు తెలంగాణ లో 3 కోట్ల 50 లక్షలు ఉండేది.. ఇప్పుడు 3 కోట్ల 70 లక్షల మంది ఉన్నారు. కేంద్రం నుండి జనాభా ప్రాతిపదికన దక్షిణ ,ఉత్తర భారతదేశానికి నిధులు జనాభా ప్రాతిపదికన ఇస్తున్నారు.. దక్షిణ భారతదేశంలో కుటుంబ నియంత్రణ కార్యక్రమాలు పాటించడం జనాభా తగ్గింది. 160 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టీ లక్ష మంది ఉద్యుగులతో ఈ ప్రక్రియ చేపట్టింది. సలహాలు సూచనలు ఇవ్వండి సున్నితమైన అంశం

చాలా కాలంగా ఎంతో మంది మేదావులు, సంఘాలు, ఉద్యమకారులు ఈ సర్వే కోసం ఉద్యమిస్తే రాహుల్ గాంధీ ఆలోచనకు అనుగుణంగా ఎవరెంతో వారంతా తెలవాల్సిందే అని ఈ సర్వే జరిగింది. బలహీన వర్గాలకు న్యాయం జరగాలి రోడ్డు మ్యాప్ రావాలి వారికి అందే కార్యక్రమాలపై ఆలోచన చేయాలి బలహీన వర్గాలకు న్యాయం జరుగుతున్నప్పుడు దానికి మించిన సంతోషం లేదు. అందరూ కార్యక్రమాన్ని పార్టీలకు అతీతంగా బలహీన వర్గాల బిడ్డలు స్వాగతిస్తూ సలహాలు సూచనలు ఇవ్వండి బలహీన వర్గాలకు న్యాయం జరగలేనే దానికన్నా మించిన సంతోషం ఇంకోటి ఉండదు. బలహీన వర్గాల మార్పుకు శ్రీకారం చుడుతున్న రోజు 10 సంవత్సరాలుగా కావాలనే ఉద్యమకారులు స్వాగతించాలి. గొప్ప చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్న బలహీన వర్గాల బిడ్డగా సబ్ కమిటీ సభ్యుడిగా డిక్లరేషన్ చైర్మన్ గా, బలహీన వర్గాల మంత్రిగా కుల సర్వే తీర్మానం ప్రవేశ పెట్టే అదృష్టం కలిగింది మన వర్గాలకు అన్నిటికీ న్యాయం జరిగే కార్యక్రమం అందరూ సలహాలు సూచనలు ఇవ్వండి.

# కేసీఆర్‌పై కేడర్‌లో తగ్గుతున్న విశ్వాసం ?

-మొదటిపేజీ తరువాయి

అసెంబ్లీకి కూడా రాకపోవటంతో గత ఏడాది కాలంగా బీఆర్ఎస్ నేతలు సైతం కేసీఆర్ తీరుపట్ల అసహనం వ్యక్తం చేస్తున్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు ప్రజల్లో తిరుగుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నప్పటికీ.. కేసీఆర్ మాత్రం ఫాంహౌస్‌కే పరిమితమవుతున్నారు.పార్టీ శ్రేణులు ఫాంహౌస్‌కి వెళ్లి కలిసినప్పుడు మాత్రం ప్రభుత్వంపై విమర్శలు గుప్పించడం.. ఇక వస్తున్నా కాసుకోండి అంటూ హెచ్చరించడం.. ఆయన మాట్లాడే వీడియోను సదరు నేతలు సోషల్ మీడియాలో విడుదల చేయడం.. ఏడాదికాలంగా పరిపాటై పోయింది. కేసీఆర్ మాత్రం బయటకు వచ్చింది లేదు. తాజాగా.. మరోసారి కేసీఆర్ ఫాంహౌస్ నుంచి డైలాగ్ వీడియో రిలీజ్ అయింది. ఫిబ్రవరి చివరిలో పెద్ద సభ పెడదాం.. కాంగ్రెస్ పాలనను గమనిస్తున్నా.. నేను దెబ్బ కొడితే గట్టిగానే కొడతా అంటూ బీఆర్ఎస్ శ్రేణుల్లో కేసీఆర్ ఉత్సాహం నింపే ప్రయత్నం చేశారు. ఈ నెలాఖరులో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేస్తామని సెలవిచ్చారుకేసీఆర్ వ్యాఖ్యలతో బీఆర్ఎస్ నేతలు సంతోషపడుతున్నప్పటికీ.. అదే సమయంలో వారిలో అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయంట. ఏడాది కాలంగా ఇలాంటి విమర్శలే చేస్తూ ప్రజాక్షేత్రానికి దూరమైన కేసీఆర్ ఈ సారైనా ఆయన చెప్పిన విధంగా ఫిబ్రవరి చివరిలో బయటకు వచ్చి బహిరంగ సభలో ప్రసంగిస్తారా అన్న అనుమానం వేధిస్తుందంట. సొంత పార్టీ వారే ఆయనపై అంత అనుమాన పడుతుంటే.. మరోవైపు అధికారపక్షం నుంచి కేసీఆర్ వ్యాఖ్యలపై గట్టి రిటార్ట్‌లే పడుతున్నాయి. కొడితే తాను మామూలుగా కొట్టనన్న కేసీఆర్ వ్యాఖ్యలకు రేవంత్ కౌంటర్ ఇచ్చారు. గట్టిగా కొట్టడం సంగతి అటుంచితే.. ముందు సరిగ్గా నిలబడటం నేర్చుకోమని సీఎం రేవంత్ సలహా ఇచ్చారు. ట్విట్టర్లో లైకులు ఎక్కువగా వచ్చాయని కేసీఆర్ చెప్పుకుంటున్నారని, దీన్ని బట్టి ఆయన మానసిక స్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు సీఎం రేవంత్ రెడ్డి.అదలా ఉంటే కేసీఆర్ తాజా వ్యాఖ్యలను బీఆర్ఎస్ శ్రేణులే విశ్వసించడం లేదంట. ఇదిగో వస్తున్నా.. అదిగో వస్తున్నా అంటూ గత ఏడాది కాలంగా ఫామ్ హౌస్‌లో నుంచి ప్రకటనలు గుప్పించి కేడర్‌లో ఉత్సాహాన్ని నింపడానికి ఆయన చేస్తున్న ప్రయత్నాలు.. అంతిమంగా పార్టీ క్యాడర్ ను ఇబ్బందుల్లోకి నెట్టడానికి తప్ప మరెందుకూ పనికిరావడం లేదని పార్టీ శ్రేణులు బాహాటంగానే వ్యాఖ్యానిస్తున్నాయి.

## సంపాదకీయం

# కాలుష్యంపై కానరాని హామీ!

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు బహుశా తొలిసారిగా ఆప్ నేత అరవింద్ కేజ్రీవాల్‌కు ప్రతిష్ఠాత్మకం కాబోతున్నాయి. పార్టీ నేతలు జైలుకు వెళ్లి రావడం, కేజ్రీవాల్ సిఎంగా తప్పుకోవడం వంటి పరిణామాల మధ్య ఎన్నికలు ఈ నెల 5న జరుగబోతున్నాయి. అయితే బిజెపి కూడా ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. ఎప్పుడూ లేని విధం గా వరాల జల్లుతో మేనిఫెస్టో విడుదల చేసింది. ఉచిత పథకాలకు తానేమీ తీసిపోనని చెప్పుకుంది. కానీ ఏ ఒక్కరూ ఢిల్లీ కాలుష్యంపై మాట్లాడడం లేదు. కేవలం ఉచిత పథకాలకే పరిమితం కావడం గమనార్హం. అయితే దేశ రాజధాని కావడంతో మోడీ కూడా ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. ఓ రకంగా చెప్పాలంటే ముక్కోణపు పోటీ జరుగుతోంది. ఢిల్లీలో అధికారానికి దూరంగా ఉంటూ వస్తున్న బిజెపి ఈసారి ఎట్లాగైనా అధికారం చేపట్టాలని పట్టుదలగా ఉంది. పదేళ్ల ఆప్ ప్రభుత్వం ఎదుర్కొంటున్న ప్రభుత్వ వ్యతిరేకత అందుకు అనుకూలం కాగలదని ఆశిస్తున్నది. మొహల్లా క్లినిక్‌లు, కార్పొరేట్ స్థాయిలో మున్సిపల్ పాఠశాలలను ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలలో కొంతమేరకు కేజ్రీవాల్‌కు దేశంలో మరే ఇతర ముఖ్యమంత్రి సాధింపలేని పాలనా విజయాలు సాధించినా గెలుపుకోసం అవి మాత్రమే సరిపోవు. ప్రపంచంలోనే అత్యంత కాలుష్యమైన, అపరిశుభ్రమైన దేశ రాజధానిగా నేడు ఢిల్లీ అప్రతిష్ఠకు గురవుతున్నది. ప్రధాని నరేంద్ర మోడీ చెబుతున్నట్లు మరో మూడేళ్లలో భారత్ ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగినా, 2047 నాటికి 'వికసిత్ భారత్'గా అభివృద్ధి చెందినా, ఇటువంటి రాజధాని నగరంతో అంతర్జాతీయంగా భారత్ సగర్వంగా నిలబడలేదు. ఒక వంక మురికి కాలువగా మారిపోయిన యమునా నది, ఇంకోవైపు ఎటు చూసినా కనిపించే వ్యర్థ పదార్థాలు. ఇవి కాకుండా కాలుష్యానికి కారణం అవుతున్నాయి. ఇవన్నీ కలిసి రాష్ట్ర ప్రభుత్వం అసమర్థత, వైఫల్యాలు ప్రజల ముందు నిలుస్తున్నాయి. అవినీతి వ్యతిరేక ఉద్యమం నుండి ప్రజాజీవనం ప్రారంభించిన కేజ్రీవాల్ స్వయంగా అవినీతి కేసులో జైలుకు వెళ్లిరావడం, ఆయన సహచరులు అనేక మంది వెళ్లడం కూడా ఆ పార్టీని ఆత్మరక్షణలో పడేస్తున్నాయి. ఆ కేసులు అన్ని రాజకీయ కక్ష సాధింపుగా నమోదు చేసినవి అని చెబుతున్నా, ఆ కేసులు ఏవీ న్యాయస్థానాల ముందు నిలబడే అవకాశాలు ఉన్నా, లేకున్నా జరగాల్సిన నష్టం జరిగిపోయింది. అందుకనే తన రాజకీయ జీవనంలో పెను సవాల్‌ను ఇప్పుడు ఆయన ఎదుర్కొంటున్నారు. మరోవంక బలమైన స్థానిక నాయకత్వం లేకపోవడంతో 2014 నుండి వరుసగా మొత్తం 7 లోక్‌సభ సీట్లను గెల్చుకుంటున్నప్పటికీ అసెంబ్లీ ఎన్నికలలో బిజెపికు పరాజయం తప్పడం లేదు. మీడియాలో సంచలనాలు సృష్టించే నాయకులపై ఆధారపడుతుంది. కానీ ఇతర పార్టీల మాదిరిగా క్షేత్రస్థాయిలో జనం మధ్యలో పనిచేసే నాయకులను ప్రోత్సహించడం లేదు. దానితో మొదటిసారిగా ఢిల్లీ మున్సిపల్ ఎన్నికల్లో సైతం పరాజయం తప్పలేదు. 'శేష్ మహల్' గురించి కొంతమేరకు కేజ్రీవాల్‌ను ఇరకాటంలో పడవేసినా, బంగారు పూత పూసిన టాయిలెట్ ఫిట్టింగ్‌లు, స్విమ్మింగ్ పూల్ వంటి అద్భుతమైన ప్రచారాల వివరాలు అవాస్తవమని వెల్లడి కావడంతో వెంటనే బిజెపి తమ ప్రచారాన్ని మార్చివేశారు. ఒక్కసారి అధికారం ఇస్తే ఢిల్లీ రూపురేఖలను తాము మాత్రమే మార్చగలము అని చెప్తున్నారు. ఢిల్లీ తీవ్రమైన నీటి సమస్య ఎదుర్కొంటున్న సమయంలో పొరుగునున్న హర్యానాలోని బిజెపి ప్రభుత్వం సహకరించే విధంగా కేంద్రం ఎటువంటి చొరవ తీసుకోలేక పోయింది. ఢిల్లీలోని దళితుల మద్దతు పొందటం బిజెపికి ఓ సవాల్‌గా మారే సూచనలు కనిపిస్తున్నాయి. వాస్తవానికి కేజ్రీవాల్‌తో సమానంగా ప్రజాదరణ గల నాయకులు ఎవ్వరూ బిజెపిలో లేరు. అందుకనే ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటించేందుకు బిజెపి వెనకాడుతుంది. పైగా పలు రాష్ట్రాల్లో ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటించకుండానే గెలుపొంది ప్రభుత్వాలు ఏర్పాటు చేయడం, ప్రజాదరణతో సంబంధం లేకుండా ముఖ్యమంత్రులను ఎంపిక చేస్తున్న బిజెపి ఢిల్లీలో సైతం కేవలం ప్రధాని మోడీ ప్రజాకర్షణపైననే ఆధారపడుతుంది. అయితే గత ఏడాది లోక్‌సభ ఎన్నికల సమయం నుండి ఓటర్లను ఆకర్షించడంతో మోడీకి సైతం పరిమితులున్నాయని స్పష్టం కావడం బిజెపికి ప్రమాద సంకేతాలను సూచిస్తున్నది. అందుకనే ఢిల్లీ ఎన్నికలు బిజెపి నాయకత్వంపై అగ్నిపరీక్షగా మారాయి. ఈ ఎన్నికలలో గెలుపొందితే జాతీయ స్థాయిలో బిజెపికి వ్యతిరేకంగా కాంగ్రెస్‌తో సంబంధం లేకుండా కేజ్రీవాల్, అఖిలేశ్, మమతా బెనర్జీ వంటి వారు కలిసి బలమైన ప్రత్యామ్నాయం అందించే ప్రయత్నం చేసే అవకాశం ఉంటుంది. బిజెపికి సైతం జాతీయ స్థాయిలో రాహుల్ గాంధీ కాకుండా మరో నాయకుడు మోడీకి పోటీగా ఎదగడం ఇష్టం లేదు. అందుకనే కేజ్రీవాల్‌ను ఓడించడం ఆ పార్టీకి చాలా అవసరంగా ఉంది. ఢిల్లీ ఎన్నికలలో కాంగ్రెస్ ఓ రకంగా ఏకాకిగా పోటీ చేస్తున్నది. ప్రతిపక్షాలు ఆప్ పట్ల సానుకూలత వ్యక్తంచేయడం రాబోయే రోజులలో జాతీయ స్థాయిలో ఆ పార్టీ మరింత ఏకాకిగా మారే సంకేతాలను అందిస్తున్నది. దేశ రాజధాని అసెంబ్లీ ఎన్నికలలో ఏపార్టీ కూడా కాలుష్యంపై హామీ ఇవ్వకపోవడం, ఏ పార్టీ చూసినా కానీ ఉచితాలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నాలు చేస్తున్నారు గాని కాలుష్యం లేని ఢిల్లీగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తామని చెప్పడం లేదు.

## బిజెపి తొలితరం నేత, దక్షిణ భారతదేశం

# తొలి బీజేపీ ఎంపీ చందుపట్ల జంగారెడ్డి

భారతీయ జనతా పార్టీలో బిజెపి తొలితరం నేత, దక్షిణ భారతదేశం తొలి బీజేపీ ఎంపీ గా ఎమ్మెల్యేగా సేవలందించిన నాయకుడు చందుపట్ల జంగారెడ్డి, ఈయన 1935, నవంబరు 18న పరకాల గ్రామంలోజన్మించాడు. తెలంగాణ రాష్ట్రం వరంగల్ జిల్లా నివాసం హన్మకొండలో ఉన్నాడు. శ్రీమతి సుదేష్మాను 1953లో వివాహమాడాడు. తెలంగాణ ప్రాంతానికి హనుమకొండ నుంచే 1984 వరంగల్ జిల్లాలో కాదు అప్పటి మొత్తం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి లోక్ సభలో బీజేపీకి ప్రాతినిధ్యం వహించిన ఏకైక వ్యక్తి చందుపట్ల జంగారెడ్డి కావడం విశేషం. ఇక ఆ ఎన్నికల్లో వాజ్ పాయ్, అద్వానీ వంటి బీజేపీ అగ్రనాయకులందరూ పరాజయం పాలయ్యారు. ఆ భారతీయ జనతా పార్టీ జిల్లాలో మొదటి వ్యక్తి. జంగారెడ్డి కొద్ది రోజులు ప్రభుత్వ పాఠశాలలో హయ్యర్ సెకండరీ (టీచర్) బడిపంతులుగా పనిచేశాడు. పరకాల నియోజకవర్గం నుండి శాసనసభ్యునిగా భారతీయ జనసంఘ పార్టీ నుండి ఇండిపెండెంట్ బి. కైలాసం పై గెలిచి శాసనససభలో అడుగుపెట్టాడు. ఇదే పరకాల అసెంబ్లీ నియోజకవర్గం నుండి శాసనసభ్యునిగా మళ్ళీ భారతీయ జనసంఘ పార్టీ నుండి 1972లో పోటీచేసి పింగళి ధర్మా రెడ్డి చేతిలో ఓటమి చెందాడు. తరువాత 1978లో మళ్ళీ పింగళి ధర్మా రెడ్డి పై శాసనసభ్యునిగా మళ్ళీ భారతీయ జనసంఘ



పార్టీ నుండి విజయం సాధించాడు. దీనికి వేదిక మాత్రం శాయంపేట అసెంబ్లీ నియోజకవర్గం అయింది. పరకాల అసెంబ్లీ నియోజకవర్గం ఎస్సి రిజర్వ్ కావడం మూలానా ఇద్దరు కూడా రెడ్డి సామాజికవర్గం వారు కావడం వలన పరకాల పక్కనే ఉన్న జనరల్ సీటు శాయంపేట అసెంబ్లీ నియోజకవర్గం నుండి తలపడ్డారు. 1984 లో భాజపా 543 నియోజకవర్గాలలో కేవలం రెండింటిని గెలుపొందింది ఒకటి అవిభాజ్య ఆంధ్ర ప్రదేశ్ లోని హనుమకొండ కాగా, ఏకే పటేల్ అనే బీజేపీ అభ్యర్థి గెలుపొందిన గుజరాత్ లోని మెహ్సానా నియోజక వర్గం రెండోది. హనుమకొండ నుంచే కాదు మొత్తం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం నుంచి లోక్ సభలో బీజేపీకి ప్రాతినిధ్యం వహించిన ఏకైక వ్యక్తి చందుపట్ల జంగారెడ్డి. మాజీ ముఖ్యమంత్రిగా, కాంగ్రెస్‌లో కీలక నేతగా దేశంలోనే ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టిన దివంగత మాజీ ప్రధాని పాములపర్తి వెంకట నరసింహారావు పై 54వేల పైచిలుకు ఓట్లతో విజయం సాధించి దక్షిణ భారతదేశం తొలి బీజేపీ తొలి పార్లమెంటు సభ్యుడుగా హనుమకొండ నుండి జంగారెడ్డి ఎంపికయ్యాడు. దక్షిణ భారతదేశం నుంచి ఆయనే తొలి బీజేపీ ఎంపీ కావడం ఓ రికార్డు. ఆ సమయంలో స్థానికుడు కావడం వలన అభిమానంతో జనం జంగారెడ్డిని ఆదరించారు. ఆ విజయం చరిత్ర పుటల్లో భద్రంగా ఉంది. 1989,1991,1996లో కాంగ్రెస్ పార్టీ నుండి కమాలుద్దీన్ అహ్మద్ చేతిలో జంగారెడ్డి భారతీయ జనతా పార్టీ నుండి పోటీచేసి ఓటమి చెందారు. జంగారెడ్డి 87 యేళ్ళ వయసులో అనారోగ్యంతో బాధపడుతూ 2022, ఫిబ్రవరి 5న హైదరాబాదులో మరణించాడు. ఆయనకు కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

# లింగ అసమానతల చట్రంలో మహిళ

తెలంగాణకు గర్వకారణంగా నిలుస్తున్న భద్రాచలం అమ్మాయి "గొంగడి త్రిష" భారత అండర్19 టి20 ప్రపంచ కప్ క్రికెట్ జట్టులో ఆల్‌రౌండర్‌గా ఇటీవల స్కాట్‌లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆల్‌రౌండ్ ప్రతిభతో 59 బంతుల్లో 110 పరుగులు చేయడమే కాకుండా మూడు వికెట్లను కూడా పడగొట్టి భారత్‌కు తిరుగులేని విజయం తీసుకురావడంతో పాటు తర్వాత మ్యాచీల్లో కూడా తన సత్తా చాటి భరతమాత చేతికి కప్ అందించడంలో ప్రధాన భూమిక పోషించి సగర్వ పుత్రికగా జట్టులో సుస్థిర స్థానంతో పాటు భారతీయుల, ముఖ్యంగా తెలుగు ప్రజల మన్ననలు పొందగలగడం హర్షదాయకం. అదే విధంగా వరంగల్ జిల్లా కల్లెడ గ్రామానికి చెందిన "దీప్తి జివాంజీ" అనేక ఛీత్కారాలు, హేళనలు, ఒడుదుడుకులను అధిగమిస్తూ సెప్టెంబర్-2024లో నిర్వహించిన ప్యారిస్ పారాలింపిక్స్‌లో 400 మీ పరుగు పందెంలో పాల్గొని కాంస్య పతకం గెలిచి తన సత్తా చాటడం, ఇటీవల భారత ప్రభుత్వం చేత పద్మశ్రీ పురస్కారం పొందడం చూసాం. ఈ విధంగా క్రీడారంగంలో రాణించిన బాలికలు, మహిళల సంఖ్య వేళ్ల మీద లెక్కించే విధంగా ఉంటున్నది. భరతమాత ఎదుర్కొంటున్న పలు ప్రధాన సమస్యల్లో సామాజిక, లింగ, ఆర్థిక, పెంపక అసమానత కూడా ఉండడం విచారకరం. ఆడ బిడ్డ పుట్టిన క్షణం నుంచి పెంపకం, విద్యాభ్యాసం, ఆదరణ, లైంగిక వేధింపుల సమస్యలు, అవకాశాల కల్పన, ప్రోత్సాహం, సామాజిక గుర్తింపుల్లో తల్లితండ్రులు, పౌర సమాజ అసమానతల వివక్షలో నలిగి వంటింటికి, పిల్లల్ని కనే యంత్రంగా మాత్రమే వినియోగించబడుతున్నది. భారత దేశవ్యాప్తంగా లింగ వివక్ష సర్వత్రా వ్యాపించింది. బాలికలను మహిళా లోకాన్ని క్రీడల వైపుకు ఆకర్షించడానికి ప్రతి ఏట 05 ఫిబ్రవరి రోజున "జాతీయ బాలికల, మహిళా క్రీడల దినం (నేషనల్ గర్ల్ అండ్ వూమెన్ స్పోర్ట్స్ డే)" నిర్వహించడం 1987 నుంచి ప్రారంభం అయ్యింది. క్రీడల పట్ల ఆసక్తి చూపుతున్న బాలికలు, మహిళలను ప్రోత్సహించడం, క్రీడా నైపుణ్యాలను సరైన శిక్షణల ద్వారా పెంపొందించడం, వారిలో దాగి ఉన్న అనంతమైన శక్తియుక్తులను బహిర్గత పరచడం లాంటి అంశాలను చర్చించడం, అవగాహన పర్చడం జరుగుతుంది. క్రీడలతో ఆత్మ గౌరవం, విశ్వాసం, స్థిరత్వం, క్రీడాస్ఫూర్తి, శారీరక - మానసిక పటుత్వం, సంపూర్ణ ఆరోగ్యం, సమాజ గుర్తింపు, ఉద్యోగాలు, అవార్డులు లాంటివి ఒనగూడుతాయి.



పాఠశాల దశలోనే బాలికలను క్రీడల పట్ల ఆకర్షించడం, వారు చూపుతున్న ఆసక్తిని బట్టి క్రీడల్లో కోచింగ్ ఇస్తూ, వారిలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాలకు మెరుగులు దిద్దుతూనే రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ క్రీడా పోటీల్లో పాల్గొనే విధంగా ప్రోత్సహిస్తూ అంతర్జాతీయ క్రీడాకారిణిల స్థాయికి తీసుకురావడం మనందరి కర్తవ్యం అని తెలుసుకోవాలి. క్రీడాకారిణిలు ఆట స్థలంలో నేర్చుకున్న క్రీడాస్ఫూర్తి తమ జీవిత కాలంలో కూడా నిలదొక్కుకోవడానికి, విజేతలుగా నిలవడానికి దోహదపడతాయని గమనించాలి. క్రీడారంగంలో చేరిన బాలికలు, మహిళల పట్ల సమాజంలో చిన్న చూపు, వివక్షపూరిత ప్రవర్తనకు గురికావడం, కుటుంబాల అభ్యంతరాలు, బాడీ షేమింగ్ దురాచారం, నిధుల కేటాయింపులో వివక్ష, కవరేజ్ చేయడంలో తేడాలు, స్పాన్సరర్స్ దొరక్క పోవడం, దాదాపు 65 శాతం వరకు లైంగిక వేధింపులు, బలవంతపు పెళ్లిళ్లు చేయడం, క్రీడాభివృద్ధి వసతుల లేమి లాంటి ప్రతిబంధకాల నడుమ స్త్రీ సమాజం క్రీడల్లో చూపాల్సింతగా ప్రతిభను ప్రదర్శించడం లేదు. భారత క్రీడా క్షేత్రంలో తమ సత్తాను చాటుతూ అంతర్జాతీయ మైదానాల్లో మెరిసి పతకాలతో మురిసిన మహిళామణులు ఎందరో ఉన్నారు. మేరీ కోమ్(బాక్సర్), కరణం మల్లేశ్వరీ(వెయిట్ లిఫ్టింగ్-రాజీవ్ గాంధీ ఖేల్ రత్నా), పి వి సింధూ (బ్యాడ్మింటన్), దూటీ చంద్?(అథ్లేట్), సానియా మిర్జా (టెన్నీస్), సైనా నెహవాల్(బ్యాడ్మింటన్), సాక్షి మల్లిక్(కుస్తీ), మీరాభాయి చాను(వెయిట్ లిఫ్టింగ్), మను బాకర్(షూటర్), పి టి ఉషా (రన్నర్), దీపా కర్మాకర్(జిమ్నాస్టిక్), మిథాలీరాజ్(క్రికెట్), హిమా దాస్(అథ్లెట్) లాంటి ఎందరో క్రీడాకారిణిలు తమ సత్తాను చాటి ప్రపంచ స్థాయి క్రీడల్లో పతకాలు పొందారు. ఆసక్తి, క్రీడా నైపుణ్యాలు మెండుగా ఉన్న ఎందరో మహిళలు, బాలికలు ప్రోత్సాహం కరువై ఇంటికి మాత్రమే పరిమితం అవుతున్నారు. నేటి ఆధునిక సమాజంలో తల్లితండ్రులు, పౌర సమాజం బాలికలను, మహిళలను క్రీడా క్షేత్రంలోకి దించుతూ, తగు సౌకర్యాలను కల్పిస్తూ, మరో పివి సింధు లేదా కరణం మల్లేశ్వరీల వారసులను తయారు చేయడానికి కృషి చేయాలని కోరుకుందాం.

# భీష్మాద్వాదశి వ్రత మహాత్మ్యం

మాఘ శుక్ల సప్తమి మొదలు ఏకాదశి వరకు గల ఐదు రోజులను భీష్మ పంచకాలుగా భావిస్తారు. భారత యుద్ధం సమయంలో క్షతగాత్రుడై, దక్షిణాయనంలో ప్రాణం వదలడానికి ఇష్టం లేని భీష్ముడు ఉత్తరాయణం వచ్చే వరకూ, అంపశయ్యపై పరుండి ఉండి, మాఘ శుక్ల సప్తమి నుండి ఐదు రోజులలో రోజుకొక ప్రాణాన్ని విడనాడారని చెపుతారు. కాలనిర్ణయ చంద్రిక, నిర్ణయ సింధు, ధర్మసింధు, కాల మాధవీయం మున్నగు గ్రంథాలు మాఘ శుద్ధాష్ట మిని భీష్మ నిర్యాణ దినంగా చెపుతున్నాయి. కార్తీక బహుళ అమావాస్య నాడు భారత యుద్ధ ప్రారంభ దినంగా భావించబడుతుంది. కార్తీకమాసంలో రేవతీ నక్షత్రంనాడు శ్రీకృష్ణుడు, కౌరవుల వద్దకు రాయబారానికి పయనమైనట్లు భారతంలో ఉంది. కార్తీక పౌర్ణమినాడు కృత్తికా నక్షత్రం అవుతుంది. కృత్తికా నక్షత్రానికి మూడవ పూర్వపు నక్షత్రం రేవతి. ఆనాటి గణనలో రేవతీ నక్షత్రం శుద్ధ త్రయో దశి అవుతుంది. రాయబారిగా వెళ్ళిన కృష్ణుడు హస్తినాపురంలో కొద్ది రోజులున్నాడు. వస్తూ కర్ణునితో మాట్లాడాడు. సదరు సంభాషణలో శ్రీకృష్ణుడు జ్యేష్టా నక్షత్రంతో కూడిన అమావాస్య నాడు యుద్ధం ప్రారంభం కాగలదని కర్ణునికి చెపుతాడు.



భీష్ముడు అంశయ్యపై యాభై ఎనిమిది రోజులు ఉన్నట్లు భారతంలో స్పష్టపరచబడింది. భీష్మాచార్యులు యుద్ధం చేసింది పది రోజులు. భారత యుద్ధం ప్రారంభమైన కార్తీక బహుళ అమావాస్య నుండి 68 రోజులు లెక్కిస్తే వచ్చేది మాఘ శుద్ధాష్టమి. అదీగాక భారత యుద్ధ ప్రారంభంలో అర్జునుడు బంధు వధకు శంకిస్తాడు. ఆ సందర్భం లోనే శ్రీకృష్ణుడు, విజయునికి తత్త్వోపదేశం చేస్తాడు. ఆ ఉపదేశమే భగవద్గీత. ఈ ఉపదేశం యుద్ధం ప్రారంభ దినాన జరిగింది. ఆ దినాననే గీతా జయంతి (భగవద్గీత పుట్టినదినం)గా జరపడం కొన్ని చోట్ల ఉంది. కనుక మాఘ శుక్లపక్ష అష్టమియే భీష్మనిర్యాణ దినంగా భావిస్తారు. మహాతపస్వి అయిన భీష్ముడు పితృభక్తికి, ఇచ్చినమాట నిలబెట్టు కోవడానికి, శౌర్యసంపదకు ఓ గొప్ప ఉదాహరణ. అపారమైన శాస్త్రవిజ్ఞానాన్ని, ధర్మతత్వాన్ని, పరమాత్మతత్వాన్ని కూడా చక్కగా అవగతం చేసుకున్నాడు. అంపశయ్య మీద ఉన్నప్పుడు కృష్ణ భగవానుడి ప్రోత్సాహంతోనే ధర్మరాజుకు గొప్పజ్ఞానాన్ని ప్రబోధించాడు. వర్ణాశ్రమ ధర్మాలు, రాజ ధర్మాలు, ఆపద్ధర్మాలు, మోక్ష ధర్మాలు, శ్రాద్ధ ధర్మాలు, స్త్రీ ధర్మాలు, దాన ధర్మాలు, ఇలాంటి ఎన్నెన్నో ధర్మాలను గురించి ధర్మరాజుకు ఉన్న ధర్మసందేహా లన్నింటినీ తీర్చి సమాధానా లిచ్చాడు భీష్ముడు. ఆనాడు ధర్మరాజుకు ఉపదే శించిన విష్ణు సహస్రనామాలు ఈనాటికీ ప్రజల నాలుకల మీద నానుతూనే ఉన్నాయి. పద్మపురాణంలో, హేమాద్రి వ్రత ఖండంలో భీష్మాష్టమి గురించి చెప్పబడింది. భీష్మాష్టమి రోజున భీష్మునికి తిలాంజలి సమర్పించే వారికి సంతాన ప్రాప్తి కలుగు తుందని విశ్వాసం. ఈనాడు భీష్మునికి తర్పణం విడవాలని స్మృతి కౌస్తుభం తెలుపుతున్నది. కృత్యసార సముచ్చయాధారంగా భీష్మాష్టమి శ్రాద్ధదినం. భీష్మ ద్వాదశి వ్రతం ఈ దినాననే ప్రారంభిస్తారని నిర్ణయ సింధువు స్పష్టపరుస్తున్నది. భీష్మాష్టమి భారత దేశమంతటా జరుపుకోవాల్సిన పర్వమని వ్రతోత్సవ చంద్రిక సూచిస్తున్నది. కొందరు పంచాంగకర్తలు ఈనాటి వివరణలో నందినీ పూజ, భీష్మాష్టమిగా పేర్కొంటారు. "వైయాఘ్ర సద్య గోత్రాయ సాంకృత్య ప్రవరాయచ, అపు త్రాయ తదామ్యే తజ్జలం భీష్మాయవర్మణే, వసూ నామావతారాయ శంతనోరాత్మజా యచ, అర్ఘ్యం దదామి భీష్మాయ ఆబాల బ్రాహ్మచారిణి". అంటూ ఈదినం నాడు భీష్ములకు తర్పణం విడవాలని అమాదేర్ జ్యోతిషి పేర్కొంటున్నది. ఈనాడు తర్పణం శ్రాద్ధం చేసిన వారికి సంవత్సర పాపం నశిస్తుందని భావన.

# మారుపేర్ల బాధితుల సమస్యను వెంటనే పరిష్కరించాలి

### మారుపేర్ల మారుపేరుల బాధితుల సమస్యను పది రోజుల్లో న్యాయం చేస్తామని మాటతప్పనా కాంగ్రెస్ ప్రభుత్వం

### రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్




**అగ్నిదారన్యూస్ గోదావరిఖని:** మారుపేర్లు, విజిలేన్స్ ఎంక్వరి పేర సింగరేణి కార్మికుల వారసులను ఉద్యోగాలు కల్పించకుండా రెవంత్ రెడ్డి సర్కార్ సింగరేణి యాజమాన్యం అరిగొస పెడుతుందని రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అగ్రహం వ్యక్తం చేశారు.సింగరేణి కారుణ్య నియామకాల్లో డిపెండెంట్ ఉద్యోగ బాధితులకు మారుపేర్లు విజిలెన్స్ పెండింగ్ సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ గోలేట్ నుండి కొత్తగూడెం కు పాదయాత్రకు గోదావరిఖని మున్సిపల్ చౌరస్త వద్ద మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... సింగరేణి ప్రారంభం లో సంస్థలో పనిచేయాడాని భయపడేవారని,ఎవ్వరు కుడా అనాడు గనిలో పనికి వేల్లినా వారు తిరిగి ప్రాణాలతో బయటకు వస్తరన్నా ఆశలేకుండా ఉండేదన్నారు. సింగరేణి యాజమాన్యం 30 సంవత్సరాల క్రితం నిరాక్షరాస్యులుగా ఉన్న వారిని మారుపేర్లతో సింగరేణి యాజమాన్యం విధులోకి తీసుకున్నారని గుర్తు చేశారు. కాంగ్రెస్ టిడిపి హాయంలో కాలరాసీనా సింగరేణి వారసత్వ ఉద్యోగాలను తిరిగి పునరుద్ధరించి కారుణ్య నియమకా పేరుతో కార్మికుల వారసుల ఉద్యోగాలు కల్పించిన ఘనత కేసీఆర్కే దక్కుతుందన్నారు.తొలి సిఎం కేసీఆర్ సింగరేణి సంస్థలో పని చేస్తున్న కార్మికుల సంబంధించిన మారుపేర్ల విషయంలో సింగరేణి సంస్థ ఈ సమస్యను పరిష్కారం చేయాలని సర్క్యులర్ జారి చేసిందని చెప్పారు. గత ఎన్నికల ప్రచారం నేటి ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డి కోల్ ప్రాంతంలోని 15 మంది ఎమ్మెల్యే లను గెలిపిస్తే సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కారం చేస్తామని వారసులకు మారుపేర్లు విజిలెన్స్ ఎంక్వేరీలు లేకుండా 10 రోజుల్లో పరిష్కారం చేస్తామని మాట ఇచ్చి సంవత్సర కాలం గడుసున్న ఈ సమస్య పరిష్కారం చేయాలేదన్నారు. రెవంత్ రెడ్డి మాటాలు నమ్మి కాంగ్రెస్ పార్టీ ని ఎమ్మెల్యేలను గెలిస్తే కారుణ్యనియామకాల బాధితులు అనేక ఇబ్బందులు పడుతున్నరన్నారు. వారసత్వం ఉద్యోగరాక శ్రీధర్ చనిపోతే ఈ ప్రభుత్వం ఈ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే లు మాట్లాడాటంలేదన్నారు. సమస్య పరిష్కారం కోసం గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం సర్క్యులర్ ఇచ్చిన అనేక రకాల కొర్రిలు పెడుతూ కార్మకుల వారసులను కాంగ్రెస్ సింగరేణి యాజమాన్యం అనేక రకాలుగా ఇబ్బందులు పెడుతున్నారన్నారు. వెంటనే మారుపేర్ల సమస్యను పరిష్కారం చేయాలని బి.ఆర్.ఎస్ పార్టీ పక్షాన ఆయన డిమాండ్ చేశారు. రాబోవు కాలంలో కాంగ్రెస్ పార్టికి సింగరేణి కార్మికులు తగిన గుణపాఠం చేబుతారన్నారు. ఈ కార్యక్రమం లో నాయకులు అచ్చే వేణు ,నారాయణదాసు మారుతి, రాజిరెడ్డి, కౌటం బాబు, కుడుదుల శ్రీనివాస్ మారుపేర్ల బాధ్యులు వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# సింగరేణిని నిండా ముంచిందే టిఆర్ఎస్ టి బి జి కే ఎస్ నాయకులు

**అగ్నిధారన్యూస్ గోదావరిఖని :**పెద్దపల్లి పర్యటనలో భాగంగా ఐ ఎన్ టి యు సి మరియు కాంగ్రెస్ పై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవిత చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన ఐఎన్టియుసి యూనియన్ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్. జన ప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ ...10 ఏళ్ళు సింగరేణిని నిండా ముంచి ఇప్పుడు నీతి వాక్యాలు చెబుతున్నారని దుయ్యబట్టారు ముఖ్యంగా మాజీ ముఖ్య ముఖ్యమంత్రి శ్రీరాంపూర్ లో కార్మికుల సమావేశం ఏర్పాటు చేసి పదివేల కోటర్లు కడతాను అని చెప్పారని మరి ఎక్కడ కట్టారు దీనికి కవిత సమాధానం చెప్పాలని , మారు పేర్ల మార్పు గురించి మాట్లాడిన కవిత బి ఆర్.ఎస్ పదేళ్లలో ఏం చేశారో చెప్పాలని , తను ఎంపీ గా ఉన్నపుడు బోగ్గు బ్లాకుల వేలం వేయటం కోసం బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎం ఎం డి ఆర్ యాక్ట్ మద్దతు తెలిపిన సంగతి తెలిసిందే అని. 10 ఏళ్లు అధికారం లో ఉండి ఇక్కడ టి బి జి కె ఎస్ నాయకులు సింగరేణి కార్మికుల రక్తం తాగితే కోల్ బెల్టు ఏరియా లో కార్మికులు బి ఆర్ ఎస్ ను బొంద పెట్టారని. అలాగే కాంగ్రెస్ ప్రజాపాలనలో కార్మికులకి ఒక్క రూపాయి ఖర్చు లేకుండా కోటి రూపాయల ప్రమాద బీమా పథకం ప్రారంభించామని అలాగే ఒప్పంద కార్మికులకు 40 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించాం అని. పెండింగ్లో ఉన్న అన్ని ఖాళీలను భర్తీ చేశామని . దేశంలో ఎక్కడా లేనివిధంగా ఒప్పంద కార్మికులకి లాభాల్లో ఐదువేల రూపాయల లాభాలు పంచి హక్కును కల్పించామని . గోదావరిఖని సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణం. ప్రజా పరిపాలన ఏర్పడిన వెంటనే ఎన్నో ఎళ్లుగా పెండింగ్లో ఉన్న డిపెండెంట్ కార్మికులవయోపరిమితి 35 నుంచి 40 సంవత్సరాల పెంచామని , నూతన బొగ్గు గనుల ప్రారంభానికి కృషి చేస్తున్నామని, లైనీ బ్లాకులో తట్టెడు మట్టి కూడా తీయని బి ఆర్ ఎస్ ప్రభుత్వం కాంగ్రెస్ ఏర్పడిన వెంటనే బొగ్గు ఉత్పత్తి మొదలుపెట్టామని . బీసీ లైసనింగ్ ఆఫీసర్ ను నియమించామని , నిరుద్యోగుల కోసం శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేశామని . గత గుర్తింపు సంఘం ఎన్నికల్లో పోటీ చేస్తే ఎన్ని ఓట్లు వచ్చాయో తెలుసుకుని మాట్లాడితే మంచిదని హితవు పలికారు.



# సిఅండ్ఎండికి శుభాకాంక్షలు తెలిపిన ఏఐటియుసి నాయకులు



### సమస్యల పరిష్కారం కోసం చొరవ చూపండి.

**అగ్నిధార న్యూస్ ,(రామగుండం):** సింగరేణి సి అండ్ ఎండి ఎన్ బలరాం నాయక్ కు సింగరేణి గుర్తింపు సంఘం ఏఐటియుసి నాయకులు పూల మొక్క అందించి శుభాకాంక్షలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం సి అండ్ ఎండి బలరాం నాయక్ కు మరో సంవత్సరం పదవి లో కొనసాగేందుకు ఉత్తర్వులు జారీ చేసిన సందర్భంగా మంగళవారం హైదరాబాద్లో సింగరేణి భవన్ లో మర్యాద పూర్వకంగా బలరాం నాయక్ ని కలిసి అభినందనలు తెలపడం జరిగిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ లు పేర్కొన్నారు. అదేవిధంగా సింగరేణి లో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించేందుకు కాలానుగుణంగా జరిగే స్ట్రక్చర్ సమావేశం ఏర్పాటు చేసి పరిష్కరించాలని సి అండ్ ఎండి ని కోరారు. దీని పై యాజమాన్యంకు గుర్తింపు సంఘం గా లేఖ రాయడం జరిగిందని గుర్తు చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి కే.సారయ్య, కందికట్ల వీరభద్రం, వై.వి.రావు, ముస్కె సమ్మయ్య తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# చదువుతో పాటు ఆహ్లాదం విజ్ఞానం

### ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్

**అగ్నిధార న్యూస్ ,(రామగుండం):** గోదావరిఖని లో గత కొన్ని వారాలుగా నడుస్తున్న ఎగ్జిబిషన్ కి రామగుండం లోని తబితా ఆశ్రమం లో ఉన్న పిల్లలను సోమవారం రాత్రి ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ ఆధ్వర్యంలో తీసికెళ్ళి ఎగ్జిబిషన్ లోని వివిధరకాల విద్యా, వైజ్ఞానిక, క్రీడలకు సంభందించిన వస్తువులను వారికి ఇప్పించడం జరిగిందని ఆ సంస్థ అధ్యక్షులు మద్దెల దినేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తబితా ఆశ్రమంలో ఉన్న పిల్లలు చదువుతున్నప్పటికిని ఆశ్రమానికె పరిమితం కాకుండా వారికి ఎగ్జిబిషన్ లో ఉన్న పలు రకాల ఆటలను, స్టాల్స్ ను చూపెట్టి అవగాహన కల్పించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. వారికి చదువు తో పాటు ఆహ్లాదం, క్రీడలు, విజ్ఞానం అవసరం అని ఆయన అన్నారు. భవిష్యత్తులో ఈ ఆశ్రమంలో ఉన్న పిల్లలు పైచదువులు చదివి ఉన్నత స్థాయి కి ఎదిగేందుకు ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ కృషి చేస్తుందని ఆయన అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ నిర్వహకులు మారుపల్లి నవీన్ కుమార్, రెణికుంట్ల నరేంద్ర, వై.లెనిన్, హెల్పింగ్ హాండ్స్ శ్యామ్, తో పాటు ఆశ్రమ నిర్వాహకులు వీరేంద్ర నాయక్ విమల దంపతుల తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# చెత్త సేకరణలో నిర్లక్ష్యం వద్దు



### జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి )జె. అరుణ శ్రీ

**అగ్నిధార న్యూస్,( రామగుండం):** స్వచ్ఛ ఆటో డ్రైవర్లు చెత్త సేకరణ విధుల్లో నిర్లక్ష్యం చేయకుండా పని చేయాలని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి )జె. అరుణ శ్రీ ఆదేశించారు. మంగళవారం రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని వివిధ డివిజన్ లను సందర్శించి పారిశుధ్య నిర్వహణ తీరును , అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా 36 వ డివిజన్ లో స్వచ్ఛ ఆటో గత కొన్ని రోజులుగా రెండు ట్రిప్పు లకు బదులుగా కేవలం ఒక ట్రిప్పు మాత్రమే పని చేస్తుండడం గమనించి హెచ్చరించారు. జి పి ఎస్ ట్రాకింగ్ సిస్టమ్ ద్వారా స్వచ్ఛ ఆటో లు , ట్రాక్టర్ల పని తీరును ఎప్పటికప్పుడు గమనించడం జరుగుతుందని అన్నారు. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి సానిటరీ సూపర్ వైజర్లు , ఇన్స్పెక్టర్ లు సిబ్బంది పని తీరును పర్యవేక్షిస్తూ భాధ్యతతో విధులు నిర్వర్తించాలని అన్నారు. అలాగే 42 , 46 డివిజన్ లలో మురుగు నీటి కాలువలను పరిశీలించారు. ప్రభుత్వ సార్వజనిక ఆసుపత్రిలో లో డ్రైనేజ్ వ్యవస్థ పరిశీలించారు. నగర పాలక సంస్థ నిర్వహణకు వీలుగా ఆర్ %డ% బి శాఖ సహకార%శీ%తో డ్రైనేజ్ ను ప్రధాన మురుగు నీటి కాలువతో అను సంధానం చేయాలని ఆదేశించారు. ఆసుపత్రి ఆవరణలో నగర పాలక సంస్థ చేపట్టిన చెత్త తొలగింపు పనులను పరిశీలించారు. నిర్మాణం పూర్తయిన నైట్ షెల్టర్ పరిశీలించి ఉపయోగంలోకి తీసుకురావడానికి చర్యలు తీసుకోవలసిందిగా అధికారులను ఆదేశించారు. రామగుండం రైల్వే స్టేషన్ ఏరియా ప్రధాన రహదారి డివైడర్ లలో పెరిగిన ముళ్ళ చెట్లను ప్రత్యక్షంగా పరిశీలించారు. ముళ్ళ చెట్లను తక్షణమే తొలగించాలని ఆదేశించారు. అలాగే మున్సిపల్ ఆఫీస్ నుండి 5 ఇంక్ లైన్ వరకు కొనసాగుతున్న సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు పనులను పరిశీలించారు.ప్రజలకు ఇబ్బంది కలగకుండా త్వరితగతిన పనులు పూర్తి చేసి ఉపయోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. ఈ సందర్భంగా నగర పాలక సంస్థ ఎస్. ఇ. శివానంద్ , ఇ. ఇ. రామన్ , సానిటరీ ఇన్స్పెక్టర్ లు సునీల్ రాథోడ్ , కుమార స్వామి తదితరులు ఉన్నారు.

# ఖని శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయంలోప్రత్యేక పూజలు




**అగ్నిధారన్యూస్ గోదావరిఖని:** పెద్దపల్లి జిల్లా గోదావరిఖని ఐబీ కాలనీ లో ని శ్రీ శ్రీ శ్రీ పెద్దమ్మ తల్లి నాగదేవత సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మించబడి పూజలందుకుంటున్న పెద్దమ్మతల్లి దేవాలయంలో దేవాలయ 5వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని అమ్మవారికి అభిషేకం, కుంకుమ పూజ, లక్మి పూజ, ప్రత్యేక హెూమ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షులు సబ్బు మల్లయ్య ముదిరాజ్ మాట్లాడుతూ...పారిశ్రామిక ప్రాంతంలో కులమతాలతో సంబంధం లేకుండా జగన్మాత శ్రీ పెద్దమ్మ తల్లిని పూజించి కోరిన కోరికలు తీర్చుతుందన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపాను పొందారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ స్వదేశీ కాంగ్రెస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు శీలం శ్రీనివాస్ ముదిరాజ్, ముఖ్యఅతిథిగా పాల్గొని పూజలు నిర్వహించారు. దేవాలయ కమిటీ సభ్యులు బర్ల మల్లయ్య,ఈర్ల రాజయ్య,బొల్లావేనా సాంబయ్య, జోడు కిష్టయ్య, అనవేణి నర్సయ్య, పిట్టల ఇస్తరి, బండి రాజేష్, రావుల స్వరాజ్, పిట్టల శంకరయ్య, జంగపెల్లి లక్ష్మయ్య, మేడి జంపన్న, పానగాని కిరణ్ మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

# సింగరేణి ఏరియా ఆసుపత్రిలో క్యాన్సర్ అవగాహన సదస్సు



**అగ్నిధారన్యూస్ గోదావరిఖని:** మంగళవారం రోజునఆర్ జి 1ఏరియా జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ ఆదేశాలమేరకు, రామగుండం ఏరియా ఆసుపత్రి ( ఏ సి ఎం ఓ) డాక్టర్. ఆర్. కిరణ్ రాజ్ ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్య విభాగం క్యాన్సర్ గురించి ఉద్యోగస్తులకు, పేషంట్స్ కు అవగాహన కార్యక్రమం నిర్వహించి సంబంధిత కర ప(తాలు అందజేశారు.

క్యాన్సర్ గురించి, వాటి నివారణ చర్యల గురించి ఆర్ జీ వన్ ఏరియా ఆరోగ్య అధికారి డాక్టర్.పద్మ ఉద్యోగస్తులకు వివరించారు.

# టిఎల్ఎఫ్ నుండి ఎమ్మెల్సీ అభ్యర్థి నాగయ్య



**అగ్నిధారన్యూస్ గోదావరి ఖని:**తెలంగాణ లెక్చరర్స్ ఫోరం నుండి రాష్ట్ర కన్వీనర్ పోకల నాగయ్యను కరీంనగర్ నిజాంబాద్ అదిలాబాద్ మెదక్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నియమిస్తున్నట్లు టిఎల్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి మురళి మనోహర్ సిద్దేశ్వర్ తెలిపారు. అధ్యక్ష ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించి ఉపాధ్యాయ అధ్యాపక సమస్యలపై నిరంతరం పోరాటం చేసే వ్యక్తి పోకల నాగయ్య అని మన టిఎల్ఎఫ్ నుండి స్వతంత్ర అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నాడని ఉపాధ్యాయ అధ్యాపకులు రాజకీయాలకు అతీతంగా మీలో ఒకడికి అవకాశం కల్పించాలని మన యొక్క శక్తిని నిరూపించాలని మాయ మాటలు చెప్పే వాళ్ళని నమ్మద్దని మనం కష్టాల్లో ఉన్నప్పుడు మొదటిగా స్పందించే వ్యక్తికి ఓటు వేయాలని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉపాధ్యాయ అధ్యాపకులు అందరూ టిఎల్ఎఫ్ కుటుంబ సభ్యులందరూ కూడా మన అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని ప్రతి ఒక్కరిని పేరుపేరునా విజ్ఞప్తి చేస్తున్నామని రాష్ట్ర కార్యవర్గం తెలిపింది.

# శ్రీవాణి హై స్కూల్ లో రథసప్తమి వేడుకలు



**అగ్నిధారన్యూస్ 8ఇంక్లైన్ కాలనీ/గోదావరిఖని:** శ్రీవాణిహైస్కూల్లో మంగళవారం రోజున శ్రీ వాణి పాఠశాలలో టీటీడీ హిందూ ధర్మ ప్రచార పరిషత్ వారిచే రథసప్తమిని,పురస్కరించుకొని విద్యార్థులతో సూర్య నమస్కారాలు,యోగాలు చేయడం జరిగింది. ఆదిత్య హృదయ పారాయణం విద్యార్థులకు సూర్య సూర్యుని యొక్క శక్తి గురించి సూర్య నమస్కారము వల్ల కలిగే లాభాల గురించి యోగ టీచర్ ఎం బాలయ్య, ఎం సత్తయ్య పిల్లలకు అర్థమయ్యే విధంగా చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ లక్ష్మణ్ కుమార్, ప్రిన్సిపాల్ మానస,మరియు ఉపాధ్యాయునిఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం అమలు కై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భాధ్యత వహించాలి.

**అగ్నిధార న్యూస్ ,(రామగుండం):** సమాచార హక్కు చట్టం అమలుపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత వహించాలని... హైదరాబాదులోని మర్రి చెన్నారెడ్డి మానవ అభివృద్ధి వనరుల కేంద్రంలో సమాచార హక్కు చట్టంపై రెండవ రోజు శిక్షణ తరగతుల్లో పలు అంశాలపై విస్తృతంగా చర్చించారు.ఈ కార్యక్రమంలో సమాచార హక్కు చట్టం శిక్షణా తరగతుల కోఆర్డినేటర్ శ్రీనివాస్ మాధవ్, ఫ్యాకల్టీ ఇన్చార్జ్ కె.సౌమ్య రాణి ఆధ్వర్యంలో విజయవంతంగా జరిగాయి, ప్రతి వినియోగదారుడు తన ఫిర్యాదును భారత ప్రభుత్వ ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవచ్చని అదేవిధంగా సుప్రీంకోర్టులో గాని తెలంగాణ హైకోర్టులో గాని వాటి వెబ్సైట్లలో బాధితులు సమాచారం చట్టం ప్రకారం తెలుసుకోవచ్చు అని తెలిపారు. దేశం మొత్తం మీద మహారాష్ట్ర రాష్ట్రంలో ఈ సమాచార హక్కు చట్టం విజయవంతంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఒక మహారాష్ట్రలో మాత్రమే 8 మంది సమాచార హక్కు చట్టం కమిషనర్లను నియమించడం ఇక్కడ గొప్ప విషయం .. తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్ తెలంగాణలో ఈ సమాచార హక్కు చట్ట విషయంలో సరిగా అమలు చేయడం లేదని సమాచారం సరిగా కూడా ఇవ్వడం లేదని పాల్గొన్న వక్తలు ఈ సందర్భంగా తమ అభిప్రాయాలను వెలిబుచ్చారు. బీహార్లో ఫోన్ ద్వారా సమాచార హక్కు చట్టం జాన్కారి అనే వ్యవస్థ ద్వారా వివరాలు తీసకుంటున్నారని ఇలాంటి విధానాన్ని తెలంగాణ రాష్ట్రంలో కూడా అమలుపరచడానికి కృషి చేస్తే సమాచార హక్కు చట్టం ద్వారా బాధితులకు ఉపయోగపడుతుందని పలువురు తెలిపారు. ప్రపంచంలోనే ప్రజలకు సంబంధించిన ప్రతి విషయము అనగా పన్నులకు సంబంధించి గా ని, వ్యక్తిగత వివరాలు గానీ లాంటి అంశాలను ఇతర దేశాలైన నార్వే, స్వీడన్, ఫిన్ ల్యాండ్ లాంటి దేశాలు ప్రతి విషయాన్ని ప్రజలకు తెలియజేస్తూ బహిర్గతం చేస్తున్నాయి. అలాంటి పారదర్శకత ప్రభుత్వాలు పాలించక పోవడం మన దురదృష్టం..ఈ కార్యక్రమంలో సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులు ఆళవందార్ వేణుమాధవ్, రాళ్ల బండి రాజన్న, పెద్దపల్లి కోటిలింగం, మెరుగు రాజయ్య తదితరులు పాల్గొన్నారు




# బాలికలఆత్మరక్షణకు కరాటే ఎంతో ఉపయోగం



**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్, :** విద్యార్థినుల ఆత్మరక్షణకు కరాటే ఎంతో ఉపయోగమని మాజీ ఎంపీపీ శాంతిరంగ్యా అన్నారు. గత నెల జడ్చర్లలో జరిగిననేషనల్ లెవల్ కరాటే ఛాంపియన్ షిప్ లో 41 మంది కస్తూర్బా పాఠశాల విద్యార్థినులు పథకాలు సాధించారు. దీంతో మంగళవారం కేజీబీవీపాఠశాలలో విద్యార్థులనుపతకాలతో సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీశాంతి రంగ్యా నాయక్ మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో చదువుతో పాటు విద్యార్థినీలఆత్మరక్షణకు కరాటే అవసరమని విద్యార్థినీల పై జరిగే దాడులను ఎదుర్కొనేందుకు వారిలో మనోధైర్యం పెంచేందుకు కరాటే ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాధారెడ్డి, పవన్, రాంలాల్,మాస్టర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



## సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** వెల్దండ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కొట్టే శేఖర్ మాతృమూర్తి అనారోగ్యంతో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ పరామర్శించి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో సిమ్మల తిరుపతిరెడ్డి, గుద్దటి కిష్టాలు ,దాసరి మహేష్, రేవెల్లి రాజు, గోరేటి భరత్ ,జంగిలి కొండల్, మట్ట భరత్ గౌడ్, జంగిలి ఆనంద్, డేవిడ్, మట్ట మల్లేష్ గౌడ్, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు

# మృతురాలి కుటుంబానికి అండగా ఉంటా



## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** తలకొండపల్లి మండల పరిధిలోని గట్టు ఇప్పలపల్లి గ్రామంలో సీతం అంజమ్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది ఈ విషయం స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి కుటుంబానికి 3000 రూపాయలు, మరియు గట్టు ఇప్పలపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి 2000, రూపాయలు రేణు రెడ్డి 2000, రూపాయలు ఆంధ్ర కృష్ణారెడ్డి 2000, రూపాయలు వారి కుటుంబానికి అందజేశారు .ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ప్రశాంత్ రెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఇంద్రకంటి శివ కుమార్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మిన్నాల డేవిడ్, మాజీ ఉప సర్పంచ్ చంద్రమౌళి,శెట్టి రాజశేఖర్,బొడ్డే కిషన్,సొప్పరి శీను,మట్ట అంజయ్య,ఏదుల మచ్చేందర్,రఫిక్,పవన్ వాల్మీకి,అంజన్ రెడ్డి,సాయి రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# మోతాదులోనే ఎరువులను వాడాలి.



**అగ్నిధార న్యూస్, భీమారం మండలం, ఫిబ్రవరి 4:** భీమారం మండలంలోని మోత్కరావుపేట గ్రామంలో మంగళవారం రోజున వరి పొలాలను మండల వ్యవసాయ అధికారి షాహిద్ అలీ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా రైతులకు అవగాహన కల్పిస్తూ, వరి, మొక్కజొన్న లో సిఫారసు చేయబడిన మోతాదు కంటే అధిక మొత్తంలో యూరియా వేయడం వలన మొక్క రసభరితమై ముగిపురుగు, సుడిదోమ ,ఇతర శిలింద్ర రోగాలకు దారితీస్తుందని వివరించడం జరిగింది. రబి సీజన్లో చలివలన మొక్కల ఎదుగుదల మందగిస్తుందని, వరి పెరుగుదలకు జింక్ 12%, జింక్ 33% స్ప్రే చేయడం వల్ల మొక్కల ఎదుగుదల పెరుగుతుందని చెప్పారు.వ్యవసాయ అధికారి వెంట రైతులు శ్రీనివాస్, జనార్ధన్, సతీష్, మహేష్ ఉన్నారు.

# బ్యాంకులు సామజిక సేవారంగంలో ముందుండాలి

## – ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంకరి కుమార్



**అగ్నిధార న్యూస్ మంథని :** బ్యాంకులు వ్యాపార వాణిజ్య సేవలతో పాటు సామాజిక సేవ రంగంలో ముందుకు సాగాలని మంథని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అంకరి కుమార్ అన్నారు. మంగళవారం గోదావరి అర్బన్ బ్యాంక్ కార్యాలయంలో గోదావరి అర్బన్ బ్యాంకు సిబ్బంది, సుదాన్ గోల్డ్ లోన్ సభ్యుల ఆధ్వర్యంలో మంథని పట్టణంలో చిరు వ్యాపారులకు గొడుగుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కస్టమర్లకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడానికి బ్యాంకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. సిబ్బంది మాట్లాడుతూ ఇతర బ్యాంకుల కంటే మెరుగైన సేవలు కస్టమర్లకు అందిస్తున్నామని, సీనియర్ సిటిజన్ లకు ,స్త్రీలకు డిపాజిట్లపై వడ్డీ శాతం ఎక్కువ ఉందని, తక్కువ వడ్డీకి, ఎక్కువ మొత్తంలో బంగారంపై రుణాలు ఇవ్వబడతాయని తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ కార్యవర్గము అధ్యక్షులు అంకరి కుమార్, ప్రధాన కార్యదర్శి పోతురాజు సమ్మయ్య, ఉపాధ్యక్షుడు బర్ల సంపత్, సహాయక కార్యదర్శి గంధం ఆంజనేయులు, కోశాధికారి తగరం రాజులను ఘనంగా సత్కరించారు. గోదావరి అర్బన్ బ్యాంక్ క్యాలెండర్ను ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంకరి కుమార్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గోదావరి అర్బన్ బ్యాంక్ మేనేజర్ కోరవేన రమేష్, సుదన్ గోల్డ్ లోన్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ,కర్ణాటక ,రాష్ట్రాల హెడ్ ఎన్నంపెల్లి సాయి కుమార్ ఏ.ఎస్.ఎమ్ వెంకటేష్, ఎగ్జిక్యూటివ్ లక్ష్మణ్, గోదావరి సిబ్బంది శంకర్, గణేష్, నాగరాజు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు



**అగ్ని ధార న్యూస్. మందమర్రి ఫిబ్రవరి 4.:** మందమర్రి పట్టణం యాపల్ ఏరియాలో గల జాతీయ రహదారిపై తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న దృష్ట్యా, మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్, మరియు స్థానిక ఎస్సై జాతీయ రహదారి అధికారులతో కలిసి సమీక్ష జరిపి, రోడ్డు ప్రమాదాలు జరగడానికి గల కారణాలు గుర్తించి, ఈరోజు రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలో భాగంగా.. జాతీయ రహదారికి ఇరువైపులా ఉన్న రైలింగ్స్ పూర్తిగా మూసివేయడం జరిగింది. గతం సంవత్సరంలో ఈ రైలింగ్స్ సందుల గుండా ప్రజలు రోడ్డు దాటడం వలన,ఇతర కారణాల వలన ప్రమాదాలు జరిగి నలుగురు మరణించినారు. అదేవిధంగా ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు.

# పనిచేసే వారికి బిజెపి పార్టీలో గుర్తింపు..

## బిజెపి మహిళా మోర్చా వనపర్తి జిల్లా అధ్యక్షురాలు అశ్విని రాధా



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :** పని చేసే వారికి ఎల్లప్పుడూ బిజెపి పార్టీలో మంచి గుర్తింపు ఉంటుందని బిజెపి మహిళా మోర్చా వనపర్తి జిల్లా అధ్యక్షురాలు అశ్విని రాధా అన్నారు.పార్టీ వనపర్తి జిల్లా అధ్యక్షుడిగా రెండవసారి ఎన్నికైన డి.నారాయణ ను వనపర్తి లోని పార్టీ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు.ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంతో పాటు పార్టీని మరింత బలోపేతం చేయడానికి ముందుండి పనిచేశారన్నారు.

# అనారోగ్యంతో మరణించిన ఆటో డ్రైవర్ కి ఆర్థిక సాయం



**అగ్ని ధార న్యూస్. మందమర్రి ఫిబ్రవరి 4.:** మంగళవారం రోజున, అనారోగ్యంతో చనిపోయిన మా తోటి ఆటో డ్రైవర్ ఊరు మందమర్రి నివాసి, మల్యాల,తిరుపతి కుటుంబ సభ్యులకు ఆసరాగా మా వంతుగా 5200 రూ. అందజేయడం జరిగింది.ఈ .. కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్క ఆటో ఓనర్ మరియు డ్రైవరుకు పేరు, పేరున నా హృదయపూర్వక ధన్యవాదములు.ఈ ఐకమత్యం ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ.. మాజీ ఆటో యూనియన్ అధ్యక్షులు మేడి.రాజు.ఈ యొక్క కార్యక్రమంలో.. మాజీ ఉపాధ్యక్షులు ఉప్పరి. సుభాష్, మాజీ కార్యదర్శి గోగు.శంకర్,సీనియర్ డ్రైవర్లు అబ్దుల్.గౌస్, ఉప్పులేటి.శంకర్,హైమద్, నాగరాజు,రాంబాబు, నహీమ్ పాల్గొన్నారు.

# హలో మాదిగ చలో హైదారాబాద్ పోస్టర్ విడుదల

## ఎమ్మార్ పి ఎస్ అధ్యక్షుడు పేరుమల్ల విజయ్ మాదిగ



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి):** కల్వకుర్తి మండలం మార్చాల గ్రామంలో హలో మాదిగ చలో హైదరాబాద్, ఫిబ్రవరి 7న లక్ష డప్పులు వేల గొంతుల మహా ఆయుధ ప్రదర్శన విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షుడు పెరుమల్ల విజయ్ మాదిగ ఆధ్వర్యంలో, వాల్ పోస్టర్లు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ, హైదారాబాద్ లో జరిగే మహా ధర్నా విజయ వంతం చేయాలని కోరారు.కార్యక్రమంలో, మార్చాల గ్రామ మాదిగ రక్త బంధువులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మందకృష్ణ మాదిగకు బి. సి. సంఘాల సంపూర్ణ మద్దతు



**అగ్ని ధార న్యూస్మందమర్రి మండలం ఫిబ్రవరి 4.:** ఎస్. సి ఏబిసిడి వర్గీకరణ కోసం ఈ నెల 7న, హైదరాబాదులో మందకృష్ణ మాదిగ సారధ్యంలో.. నిర్వహిస్తున్న లక్ష డప్పులు వేల గొంతుల కార్యక్రమానికి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని, జాతీయ బీసీ సంక్షేమ సంఘం మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి నేరెళ్ల వెంకటేష్, పట్టణ అధ్యక్షులు సకినాల శంకర్ లు అన్నారు. మంగళవారం పట్టణంలోని, అంబేద్కర్ విగ్రహం వద్ద వారు మాట్లాడుతూ... గత 30 సంవత్సరాలుగా ఎస్సీ ఎబిసిడి వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ అలుపెరుగని పోరాటం చేస్తున్నాడని, సుప్రీంకోర్టు సైతం ఏబిసిడి వర్గీకరణకు అనుకూలంగా తీర్పునిచ్చిందని అన్నారు. ఎస్సీ కులంలో ఉన్న 59 ఉపకులాలకు న్యాయం జరగాలని సంకల్పంతో వారు చేస్తున్న పోరాటానికి పూర్తి మద్దతు ప్రకటిస్తున్నామని, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపుమేరకు, ఈ కార్యక్రమంలో.. పాల్పంచుకున్నట్లు వారు ప్రకటించారు. ఈకార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు సతీష్ బాబు, కడలి శ్రీనివాస్, బోలిశెట్టి రాజన్న, కుదిరే అంజయ్య, రామసాని శేఖర్ బేర వేణుగోపాల్ రావు, దేవులపల్లి ప్రభాకర్, జామల్పూరి నర్సొజీ, పోలు సంపత్, మునిశెట్టి సత్యనారాయణ, పోలు కుమార్, పెండ్యాల గౌతమ్, మానగొండ శంకర్, రెల్లి వీరయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు జీడి సారంగం మిట్టపల్లి బాపు ఆది జాంబవ సంఘం అధ్యక్షులు కంబాల రాజనర్సు, వర్కింగ్ ప్రెసిడెంట్ బీదునూరి శంకర్, ప్రధాన కార్యదర్శి దాసరి రాజనర్సు, అధికార ప్రతినిధి ఉప్పులేటి నరేష్, చెన్నూరు మాదిగ యూత్ సంఘం అధ్యక్షుడు మంతెన సుమన్, రాముసూరు రాజేష్, దాసరి నరేష్, ముల్కల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కుల గణన తప్పుల తడక..?

పదేళ్లలో బీసీల జనాభా తగ్గిందా..
బీసీ కుల గణనకు చైర్మన్ పదవికి బీసీ మంత్రులు లేరా..?
బీసీ కుల గణన పై సందేహాలెన్నో..
బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నల్లవెల్లి శంకర్

**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన బీసీ కులగరణ సర్వే తప్పులు తడకగా ఉందని పెద్దపెల్లి జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు నల్లవెల్లి శంకర్ ఆరోపించారు. కమాన్ పూర్ మండల కేంద్రంలో మంగళవారం విలేకరులతో మాట్లాడారు. 2014 లో 51 శాతం బీసీ జనాభా ఉంటే 2024 వరకు మరింతగా బీసీ జనాభా పెరగాల్సింది పోయి 21 లక్షల జనాభాను తక్కువగా చేసి చూపించడంలో రాష్ట్ర ప్రభుత్వానికి బీసీ కుల గణన పై ఉన్న చిత్త శుద్ధి ఏమిటో తేటతెల్లం చేస్తుందన్నారు. బీసీ కుల గుణన సర్వేకు సంబందించి చైర్మన్గా నియమించడానికి బీసీలకు చెందిన మంత్రులు ఎవరు లేనట్లు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని పెట్టడంలో అంతర్యామేమిటి అని ప్రశ్నించారు. కేబినెట్ ముందుకు రాక ముందే.. బీసీ కుల గణన వెల్లడిలో అసలు మతాలబు ఏమిటనే సందేహాలు వ్యక్తమవుతున్నాయన్నారు. ప్రతి ఏడాది జనాభా పెరుగుతుందంటే అందులో బీసీల జనాభా కూడ పెరగాలి కదా.. మరి ఈ కుల గణన సర్వేలో బీసీ జనాభా ఎలా తగ్గుతుంది..? ఓసీ జనాభా ఎలా పెరుగుతుంది అంటూ ప్రశ్నించారు. బీసీ జనాభా తగ్గినా విధంగానే ఓసీ జనాభా కూడ తగ్గాలి కదా.. అంకెల గారడీ తో బీసీలను మోసం చేసే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల కుల గణన సర్వేను ఒక పావుగా వాడుకుందన్నారు. నిజంగా చిత్త శుద్ధి ఉంటే బీసీ కుల గణనకు చైర్మన్ గా బీసీ సామాజిక వర్గానికి చెందిన మంత్రిని నియమించేవారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పేది ఒక్కటి. ఆచరణలో చేసేది మరొక్కటి అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ కుల గణన పై కపటి ప్రేమ బహిర్గతమైందని, బీసీలే రేవు రాబోవు కాలంలో తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుల గణన సర్వే పత్రాలు బుట్ట దాఖలేనని వెల్లడించారు.

## ఎన్ హెచ్ ఆర్ సి కమాన్ పూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ.



**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్ :** జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు బూర్ల వంశీ ఆదేశాల మేరకు మంగళవారం కమన్పూర్ మండలం లోని అన్ని ప్రభుత్వ శాఖలలో,పోలీస్ స్టేషన్లో,ప్రభుత్వ ఆసుపత్రిలో,గోదావరిఖని 2 టౌన్ పోలీస్ స్టేషన్లో ఎన్ హెచ్ ఆర్ సి క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగినది. ఇట్టి కార్యక్రమానికి స్టేట్ సెక్రటరీ ఓడేటి చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా ప్రధనకార్యదర్శి కమలాకర్,జిల్లా నాయకులు తాటిపాముల రాజ్యలక్ష్మి, కమాన్ పూర్ మండల అధ్యక్షులు తాటిపాముల శ్రీనివాస్, మాటురి సంతోష్ కుమార్,నీలి రమేష్,భోగి సాంభరాజులు పాల్గొనడం జరిగినది. ప్రజలకు ఎక్కడ అన్యాయం జరినినా ఎన్ హెచ్ ఆర్ సి ప్రశ్నించడానికి స్వచ్ఛందంగా,నిజాయితిగా ముందు ఉంటుంది అని తెలియజేయటం జరిగింది.అలాగే ఎటువంటి సమస్యలు ఉన్న ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి తగిన న్యాయం జరిగేలా భాధితులకు అండగా ఉంటుందని అన్నారు.

## నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం..!



**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్ :** దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ను ప్రవేశ పెట్టడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ.. కమాన్ పూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద మంగళవారం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చిత్ర పటానికి బీజేపీ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడారు. వేతన జీవులకు రూ, 12 లక్షల వరకు ఇన్ కం ట్యాక్షి కల్పించడం హర్షదాయకమన్నారు. సింగరేణి పారిశ్రామిక కార్మికులకు కూడ ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలతో పాటు వ్యవసాయ రంగానికి బడ్జెట్ లో ప్రాధాన్యత కల్పించిందన్నారు. గతంలో 2014 వరకు దేశంలో 23 లక్షల కోట్ల వరకే బడ్జెట్ పెట్టుకునే పరిస్థితి ఉండేదని అదే ఇప్పుడు 2025 లో రూ, 50 లక్షల కోట్లకు బడ్జెట్ పెట్టుకునే స్థాయికి ఎదగడం మన దేశం ప్రగతి పథంలో నడుస్తుందనడానికి నిలువెత్తు నిదర్శనమని కొనియాడారు. యూనియన్ బడ్జెట్ ప్రవేశ పెట్టేటప్పుడు ప్రత్యేకంగా రాష్ట్రల పేర్లు ప్రస్థావించరనే కనీస అవగాహన లేక కాంగ్రెస్ నాయకులు అవాకులు చెవాకులు మాట్లాడం వారి అజ్ఞానికి నిదర్శమన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో భారత దేశం దిన దినం పురోగాభివృద్ధి సాధిస్తూ.. ప్రగతి పథంలో ముందుకు సాగుతుందన్నారు. పేద, మధ్య తరగతి ప్రజలకు మేలు చేసే విధంగా బడ్జెట్ ను ప్రవేశ పెట్టడం పట్ల ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కి, పార్లమెంట్ లో బడ్జెట్ ప్రవేశ పెట్టిన కేంద్ర ఆర్ధిక శాఖ మంత్రి నిర్మల సీతా రామన్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు కొయ్యడ సతీష్ యాదవ్, మచ్చగిరి రాము, మట్ట శంకర్, జంగపెల్లి అజయ్, మల్లారపు అరుణ్ కుమార్, బర్ల సదయ్య, మట్ట మల్లేష్, పెద్దపల్లి శ్యామ్, పంతకానీ విశ్వతేజ, అగ్గి శ్రావణ్, చిప్పకూర్తి సాగర్, బండ రాజలింగు లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలు పరిశుభ్రంగా ఉంచాలి



జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య.

**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్ :** కమాన్ పూర్ రామగిరి మండల లోని గ్రామాల్లో చెత్తాచెదారం లేకుండా చూసే బాధ్యత ప్రతి గ్రామ కార్యదర్శి పై ఉందని పెద్దపల్లి జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య అన్నారు. మంగళవారం కమాన్ పూర్ మండల కార్యాలయంలో కమాన్ పూర్ మండల పంచాయతీ కార్యదర్శులకు, రామగిరి మండల పంచాయతీ కార్యదర్శులకు మంగళవారం ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యముగా ఇంటి పన్నుల వసూలు 100% పూర్తి చేయాలని అలాగే పెండింగ్ లో ఉన్న అన్ని రకముల పౌర సేవలు నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే స్మశాన వాటికలో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని సూచించారు. వాణిజ్య లైసెన్సులు భవన నిర్మాణాలు అనుమతులు సెల్ టవర్ల పునరుద్ధరణల క్లియరెన్స్ ఉండాలని అన్నారు. త్వరలో రానున్న గ్రామపంచాయతీ మరి స్థానిక సంస్థల ఎన్నికల్లో అప్రమత్తంగా ఉండాలని ప్రతి కార్యదర్శి తమ విధిని మర్చిపోకూడదని అన్నారు. అలాగే ప్రతి గ్రామంలో మురికి కాలువలు శుభ్రంగా ఉండాలని త్రాగునీటి సమస్య లేకుండా చూడాలని వాటర్ ట్యాంకులో ఎప్పుడుకప్పుడు క్లోనేషన్ చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో , డి ఎల్ పి ఓ కొమ్మెర సతీష్, ఎంపీడీవో గంగాల లలిత , కమాన్ పూర్ ఎంపీవో కాట బాస్కర్, రామగిరి ఎంపీవో ఉమేష్ లతో పాటు గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## 24వ వార్డులో సమస్యలను పరిష్కరించండి..



బిజెపి వనపర్తి జిల్లా అధికార ప్రతినిధి గజరాజుల తిరుమలేష్

**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :** పట్టణంలోని 24 వ వార్డులో నెలకొన్న సమస్యలను పరిష్కరించే విధంగా చొరవ తీసుకోవాలని బిజెపి వనపర్తి జిల్లా బిజెపి అధికార ప్రతినిధి తిరుమలేష్ అన్నారు.ఈ మేరకు మంగళవారం మున్సిపల్ కమిషనర్ ఎన్.వెంకటేశ్వర్లు ను కలిసి పలు సమస్యలను విన్నవించారు.పారిశుద్ధ్యం విద్యుత్ దీపాలు,తాగునీటి సరఫరాలో సమస్యలు నెలకొన్నాయని పాడైన సిసి రోడ్ల స్థానంలో కొత్తగా నిర్మించాలని, అదేవిధంగా అర్హులకు సంక్షేమ పథకాలు అందే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి దంతోజ్ నవీన్, అరవింద్ నాయుడు,ఓ బి సి మోర్చా పట్టణ అధ్యక్షులు రవి, పట్టణ ఉపాధ్యక్షులు రాఘవేందర్ సాగర్, బూత్ అధ్యక్షులు నీలేష్, చర్లపల్లి తేజ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ ఆకస్మిక పర్యటన



**అగ్నిధారన్యూస్. మందమర్రి ఫిబ్రవరి 4.:** మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మందమర్రి మున్సిపాలిటీలో ఆకస్మిక పర్యటన చేసారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో.. కమిషనర్ ఛాంబర్ లో కమిషనర్ శాఖధిపతులతో సమీక్షా సమావేశం లో సి.ఎస్. ఆర్ పథకం కింద వచ్చిన పనులను త్వరితగతన పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం చేతలపూర్ లోని,డంపింగ్ యార్డ్ నీ సందర్శించే తడి, పొడి చెత్త వేరు చేయాలని పలు సూచనలు జారీ చేసినారు. ఎస్వీ టెంపుల్ ఏరియాలో గల నర్సరీని సందర్శించి, రాబోవు వేసవికాలం దృష్ట్యా.. మొక్కలకు షేడ్ నెట్ కట్టవలసిందిగా, పండ్ల మొక్కలను అధికంగా పెంచవలసిందిగా.. కొన్ని రకాల సూచనలు జారీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో.. మున్సిపల్ కమిషనర్ టి. రాజలింగు, డిప్యూటీ ఇంజనీర్ ఎం. సుమతి, సానిటరీ ఇన్స్పెక్టర్ వి. శ్యాంసుందర్, రెవెన్యూ ఆఫీసర్ పి. కృష్ణ ప్రసాద్, మున్సిపల్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## మృతురాలి కుటుంబానికి అండగా ఉంటా



కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** తలకొండపల్లి మండల పరిధిలోని గట్టు ఇప్పలపల్లి గ్రామంలో సీతం అంజమ్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది ఈ విషయం స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి కుటుంబానికి 3000 రూపాయలు, మరియు గట్టు ఇప్పలపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి 2000, రూపాయలు రేణు రెడ్డి 2000, రూపాయలు ఆంధ్ర కృష్ణారెడ్డి 2000, రూపాయలు వారి కుటుంబానికి అందజేశారు .ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ప్రశాంత్ రెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఇంద్రకంటి శివ కుమార్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మిన్నాల డేవిడ్, మాజీ ఉప సర్పంచ్ చంద్రమౌళి,శెట్టి రాజశేఖర్,బొడ్డే కిషన్,సొప్పరి శీను,మట్ట అంజయ్య,ఏదుల మచ్చేందర్,రఫిక్,పవన్ వాల్మీకి,అంజన్ రెడ్డి,సాయి రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## బీసీ కులగణన లో రాజకీయ కుట్రను తిప్పికొడతాం




బిజెపి బీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకూర్ల రవి గౌడ్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** బీసీ కులగణన వివరాలను పర్యవేక్షించి చుస్తే.ఇది బీసీల కోసం చేసిన సర్వే కాదాని ఇతర ముస్లిం మైనార్టీలను ఇతర మతస్తులను బీసీలుగా చిత్రీకరించే సర్వే అని అర్ధమవుతుందని ,బిజెపి బీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకూర్ల రవి గౌడ్ కల్వకుర్తి బిజెపి పార్టీ కార్యాలయంలో ఒక ప్రకటనలో ఆరోపించారు

బీసీల జనాభాను తక్కువ చూపించడం వెనుక రాజకీయ కుట్ర దాగి ఉందని, కులగణన సర్వే పారదర్శకంగా చేయలేదని కేవలం మొక్కుబడిగా మాత్రమే చేశారని గుర్తు చేశారు.


బీసీ లో ఉన్న యువకులు మేధావులు ఉద్యోగులు రాష్ట్ర ప్రభుత్వంపై తిరగబడాల్సిన అవసరం ఉందని వారి మద్దతుతో బిజెపి బీసీ మోర్చా ఆధ్వర్యంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గాప్రసాద్, జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి సూర్య కృష్ణ గౌడ్, బిజెపి పట్టణ అధ్యక్షులు బాబీ దేవ్, బిజెపి నాయకులు సురేందర్ గౌడ్, నరేష్ గౌడ్, మహేష్, సోషల్ మీడియా కన్వీనర్ లక్ష్మీనరసింహ తదితరులు పాల్గొన్నారు.




**అగ్నిధారన్యూస్ "(సంగారెడ్డి)"** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల్ షాపూర్ గ్రామానికి చెందిన కురుమ సంఘం మండల యువ నాయకుడు అంజి కుమార్తె బర్త్ డే వేడుకలను జడ్పిహెచ్ఎస్ పంపాడు పాఠశాలలో ఘనంగా నిర్వహించి విద్యార్థిని విద్యార్థులకు నోటు పుస్తకాలను,పెన్స్ పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో జడ్పిహెచ్ఎస్ ప్రధాన ఉపాధ్యాయురాలు, సిబ్బంది గ్రామ ప్రజలు అంబాజీరావు వినోద్ కుమార్ గణేష్ పాండు తదితరులు పాల్గొన్నారు

## పోలీస్ క్రీడాకారులకు అభినందనలు

**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్ :** మూడవ స్పోర్ట్స్ మీట్ లో కమాన్ పూర్ మహిళ పోలీసులు రాణించారు. ఇందులో కూరపాటి శ్రీలత కబడ్డీ తోపాటు యోగాలో రాణించి సిల్వర్ మెడల్ అవార్డులను అందుకుంది. ఈమెతో ఎలుకపల్లి జాహ్నవి జిమ్నాస్టిక్ లో వాల్టింగ్ టేబుల్ లో కాంస్య పథకం అందుకుంది. ఇటీవల కాలేశ్వరం జోన్ రామగుండం కమీషనరేట్ పరిధిలో జరిగిన కబడ్డీ పోటీల్లో రాష్ట్ర జట్టుకు కూరపాటి శ్రీలత క్యాప్టెన్సీ వహించారు. కబడ్డీలో రాణించి రాష్ట్ర స్థాయి వరకు వెళ్లారు. అలాగే యోగ పోటీల్లో సిల్వర్ మెడల్ సాధించి రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకొని మన్ననలను పొందారు. అలాగే ఎలకపల్లి జాహ్నవి జిమ్నాస్టిక్ వాల్టింగ్ టేబుల్ రాష్ట్ర స్థాయిలో రాణించి కౌశ్యపంథకాన్ని అందుకున్నారు. వీరిని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ గోదావరిఖని ఏసిపి మడత రమేష్, గోదావరిఖని టూ టౌన్ సిఐ నక్క ప్రసాదరావు కమాన్ పూర్ ఎస్సైలు కొట్టే ప్రసాద్ రవళి తో పాటు ఏఎస్ఐలు బాలాజీ నాయక్ రహీం ఖలీల్ ఖాన్ సిబ్బంది బాపన్న బాలు దాసి సతీష్ జంగిలి రమేష్ శంకర్, శ్రీనివాస్, అభినందించారు.



# యండి మహమ్మద్ కుటుంబానికి చంద్రశేఖర్ రెడ్డి చేయూత



**అగ్ని ధార న్యూస్ పెబ్బేర్ వనపర్తి జిల్లా :**పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలోని 10 వ వార్డుకు చెందిన ఎండి మహమ్మద్ మరణించిన విషయం తెలుసుకొని మాజీ రాజ్యసభ సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి వారి కుటుంబానికి 5000రూపాయలు ఆర్థిక సహాయం పంపడం జరిగింది,బిఆర్ఎస్ పెబ్బేరు పట్టణ అధ్యక్షులు వి దిలీప్ కుమార్ రెడ్డి, పెబ్బేరు మండల అధ్యక్షులు వనం రాముల యాదవ్, బిఆర్ఎస్ నాయకులు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కర్రే స్వామి,రాజశేఖర్,మాజీ కౌన్సిలర్ వేణు, సురేష్,అఖిల్, నగదును యండి మహమ్మద్ కుటుంబానికి అందజేశారు.

# ఆర్యభట్ట నే మనకు ఆదర్శం




## మదర్స్ లాప్ పాఠశాల సైన్స్ ఫెయిర్లో పలువురు ప్రముఖులు

**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :** భారతదేశ మొదటి ఉపగ్రహము ఆర్యభట్ట నే మన అందరికీ ఆదర్శనీయమని, మంగళవారము పాఠశాల సైన్స్ఫెయిర్ లో పాల్గొన్న పలువురు ప్రముఖులు గుర్తు చేశారు.వనపర్తి జిల్లా కేంద్రంలోని మదర్స్ ల్యాప్ హై స్కూల్ లో సైన్స్ ఫేర్ వేడుకలు రెండో రోజు ఘనంగా నిర్వహిస్తున్నారు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మాజీ జెడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి, వనపర్తి జిల్లా మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ ,టౌన్ ఎస్.ఐ హరి ప్రసాద్. పరీక్షల విభాగ అధికారి అధికారి గణేష్. బి ఆర్. ఎస్ మీడియా కన్వీనర్ బీచుపల్లి యాదవ్ ,వెటర్నరీ డాక్టర్ మల్లేష్లు హాజరై విద్యార్థుల ప్రయోగ నమూనాలు పరిశీలించారు, కొన్ని సైన్స్ నమూనాలు, ప్రాజెక్టులు, మెడికల్ క్యాంపులను సందర్శించి, విద్యార్థులను అభినందించారు, అనంతరం. ఈ ప్రముఖులు మాట్లాడుతూ, పాఠశాలలో నిర్వహించే ఇలాంటి సైన్స్ ఫేర్ వేడుకలే విద్యార్థులను భవిష్యత్తు శాస్త్రవేత్తలుగా తయారు చేసే వేదికలు అన్నారు,భారతదేశం 1969 లో ఇస్రోను ఏర్పాటు చేసిందని, భారత మొదటి ఉపగ్రహం ఆర్యభట్ట అని, భారతదేశం టెలివిజన్, టెలి కమ్యూనికేషన్, రేడియోవాతావరణ,ఉపగ్రహాలను అంతరిక్షంలోకి పంపి శాస్త్ర సాంకేతిక రంగాలలో అభివృద్ధి చెందుతుందని కొనియాడారు. ఈరోజు మనం అనుభవిస్తున్న సైన్స్ ఫలాల వెనుకఎంతోమంది శాస్త్రజ్ఞుల నిరంతర శ్రమ, ఒకప్పుడు యుద్ధ విమానాలు, యుద్ధ ట్యాంక్, రాడర్ వంటి టెక్నాలజీకి ఇతర దేశాలపై ఆధార పడిన మన దేశం ప్రస్తుతం స్వదేశీ పరిజ్ఞానంతో అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతూ ఇతర దేశాలకు మన ఉత్పత్తులను ఎగుమతి చేస్తుందని మన దేశ గొప్పతనం గురించి విద్యార్థులకు వివరించారు. న్యాయ నిర్ణేతలుగు వివిధ కళాశాలల అధ్యాపకులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ అబ్దుల్ ముబిన్ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులు ప్రజలకు ప్రభుత్వానికి అనుసంధాన కర్తలుగా ఉండాలి




## - హైకోర్టు న్యాయవాది ఇనుముల సత్యనారాయణ

**అగ్నిధార న్యూస్ మంథని :** జర్నలిస్టులు ప్రజలకు ప్రభుత్వానికి అనుసంధాన కర్తలుగా ఉండి, రాజకీయాలకు అతీతంగా ప్రజల పక్షాన పోరాడాలని హైకోర్టు న్యాయవాది, మాజీ వార్డు సభ్యులు ఇనుముల సత్యనారాయణ అన్నారు. మంగళవారం మంథని ప్రెస్ క్లబ్ ను సందర్శించి, ఇటీవల ఎన్నికల్లో విజయం సాధించిన మంథని ప్రెస్ క్లబ్ కార్యవర్గానికి అభినందనలు తెలిపి ఘనంగా సన్మానించి సత్కరించారు. భవిష్యత్ లో ప్రెస్ క్లబ్ కు జర్నలిస్టులకు అవసరమైన న్యాయసహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంకరి కుమార్, ఉపాధ్యక్షులు బర్ల సంపత్ పటేల్, ప్రధాన కార్యదర్శి పోతరాజు సమ్మయ్య, సహాయ కార్యదర్శి గంధం ఆంజనేయులు, కోశాధికారి తగరం రాజు, ఎన్నికల అధికారిగా వ్యవహరించిన పాత్రికేయులు కొమురోజు మారుతి, సీనియర్ పాత్రికేయులు కొమురోజు చంద్రమోహన్, ఆర్ల బాపు లకు సన్మానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జర్నలిస్టు వృత్తి అనేది అత్యంత ప్రధానమైన వృత్తి అని ఆయన తెలిపారు. రాత్రి పగలు తేడా లేకుండా వార్తల సేకరణలో జర్నలిస్టులు తీవ్రంగా శ్రమిస్తున్నారని ఆయన గుర్తు చేశారు. జర్నలిస్టుల సంక్షేమం గురించి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి జర్నలిస్టులకు సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానని ఆయన తెలిపారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పని చేస్తూ, సమాజంలో అనునిత్యం ప్రజల సమస్యల పైన పోరాటం చేస్తూ, ప్రజల కోసం పనిచేస్తున్న జర్నలిస్టుల సేవలు వెలకట్టలేనివని ఆయన గుర్తు చేశారు. నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గానికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంథని ప్రెస్ క్లబ్ సభ్యులు కంది కృష్ణారెడ్డి, లక్కాకుల నాగరాజు, బాసాని సాగర్, ఒజ్జల శ్రీనివాస్, సిలివేరి మహేందర్, కేసారపు రవి, తదితరులు పాల్గొన్నారు.

# నవజాత శిశువుల మరణాలు అరికట్టాలి

## జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :**వనపర్తి జిల్లాలో నవజాత శిశువుల మరణాలు అరికట్టేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీ ఆదర్శ సురభి ఆదేశించారు. నవజాత శిశువుల మరణాలను అరికట్టేందుకు తీసుకోవలసిన చర్యలపై కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ తో కలిసి మంగళవారం వైద్యశాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అదేవిధంగా, 2024 లో జిల్లాలో నవజాత శిశు మరణాలు సంభవించిన నాలుగు కేసులపై సంబంధిత పీహెచ్సీ వైద్యులు, బాధితులతో వెబ్ ఎక్స్ ద్వారా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. మరణాల గల కారణాలను వైద్యులు తెలపగా, బాధితులతో కూడా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. నాలుగు కేసుల్లోనూ ప్రధానంగా శ్వాస సంబంధిత, నెలలు నిండకముందే జన్మించడం వంటి సమస్యలు ఉన్నట్లు వైద్యులు తెలుపగా, దానికి పరిష్కారానికి కావాల్సిన వెంటిలేటర్స్ సహా ఇతర సామాగ్రిని సమకూర్చేందుకు చర్యలు ప్రారంభించాలన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ నవజాత శిశువుల మరణాలు సంభవించకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆస్పత్రుల్లో డెలివరీలు చేయడంతోపాటు ఆ తర్వాత శిశువు పరిస్థితులపై కొద్దిరోజులు ఫాలోఅప్ కూడా చేయాలన్నారు. శిశువులకు వైద్య పరీక్షలు చేయడంతో పాటు, పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని తల్లిదండ్రులకు సూచించారు. ముఖ్యముగా చిన్నపిల్లలలో పుట్టగానే శ్వాస ఆడక పోవడం, శరీరం ఉష్ణోగ్రతల సక్రమంగా ఉండకపోవడము, పోషకాహారం లోపం వంటి విషయాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఇటీవల మరణించిన నవజాత శిశువులకు సంబంధించిన నాలుగు కేసుల బాధితులతో మాట్లాడుతూ శిశువు అత్యవసర స్థితిలో ఆసుపత్రికి వెళ్ళినప్పుడు వారికి సరైన విధంగా ఆస్పత్రి సిబ్బంది స్పందించారా లేదా అని అడిగారు. శిశువుకు అతి అవసర పరిస్థితి ఏర్పడి ఆసుపత్రికి వెళ్ళిన సమయంలో వైద్య సిబ్బంది అందుబాటులో ఉన్నారా? ఉంటే సరిగానే స్పందించారా? అనే విషయాలను బాధితులతో మాట్లాడి తెలుసుకున్నారు.బాల్యవివాహాలను పూర్తిగా నిర్మూలించేందుకు చర్యలు చేపట్టాలి జిల్లాలో బాల్యవివాహాలు చోటు చేసుకోకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. బాల్యవివాహాలు సంఘటనలు దృష్టికి వస్తే వెంటనే బాధ్యులపై( తల్లితండ్రులు, వివాహాన్ని జరిపించిన వారు) వెంటనే కేసులు నమోదు చేయాలని జిల్లా సంక్షేమ శాఖ పరిధిలోని బాలల సంరక్షణ విభాగానికి ఆదేశించారు. ఈ విషయంలో ఏమాత్రం వెనకాడ వద్దని, తప్పనిసరిగా కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. గత ఏడాది కాలంలో బాల్య వివాహాలకు సంబంధించిన సంఘటనల జాబితా తీసుకుని చర్యలను ప్రారంభించాలన్నారు. సమావేశంలో జిల్లా వైద్యరోగ్య శాఖాధికారి శ్రీనివాసులు, జిటిఏ సుపరిండెంట్ రంగారావు, గైనకాలజీ విభాగ నిపుణులు కిరణ్మయి, జిల్లా సంక్షేమ శాఖ అధికారిని సుధారాణి, డి సి పి ఓ రాంబాబు, వైద్యధికారులు సాయినాథ్ రెడ్డి, ప్రోగ్రామింగ్ అధికారులు, మెడికల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# రైతులలో ఆత్మస్థైర్యం నింపేందుకే అధ్యయన కమిటీ పర్యటన

## కె.సి.ఆర్ హయాములో రైతు రాజు,కాంగ్రెస్ హయాములో రైతుల ఆత్మహత్యలు


## రైతుల ఉసురు పోసుకుంటున్న రేవంత్ సర్కార్

## సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :** రైతు ఆత్మహత్యల అధ్యయన కమిటీ చైర్మన్.మాజీ మంత్రిఈరోజు ఇబ్రహీం పట్నం, తదితర ప్రాంతాలలో కమిటీ సభ్యులతో కలసి విస్తృతంగా పర్యటించారు. ఇబ్రహీం పట్నంలో రుణ మాఫీ కాక రైతు భరోసా లేక దిక్కుతోచని పరిస్థితిలో ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలను పరామర్శించి అండగా ఉంటాం అని మనోధైర్యం నింపారు .అనంతరం జరిగిన సమావేశములో మాట్లాడుతూ దగాపడ్డ రైతుల సమస్యల చూసి చలించిన కె.సి.ఆర్ మలిదశ తెలంగాణ ఉద్యమం చేపట్టి రాష్ట్రాన్ని సాదించినారని అన్నారు. 9సంవత్సరాల తెలంగాణ రాష్ట్రంలో రైతు రుణ మాఫీ రైతు భరోసా రైతు భీమా వంటి వినూత్న పథకాలు సృష్టించి నిముషం పాటు కూడా కరెంట్ కోత లేకుండా చేసి వ్యవసాయాన్ని పండుగ చేశారని కొనియాడారు. వలసలు వెళ్లిన రైతులు తిరిగివచ్చి పాడిపంటలతో కుటుంబాలు విలసిల్లెల కె.సి.ఆర్ చేశారని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు డిక్లరేషన్ పేరిట 2లక్షల రుణ మాఫీ,రైతు భరోసా 15000,ధాన్యం పై 500బోనస్,కౌలు, రైతు కూలీలకు రైతు భరోసా ఇస్తామని రైతులను మోసం చేసిందని దుయ్యబట్టారు. రైతు సంక్షేమ పథకాలు యెగ్గొట్టడంతో రైతులు రాష్ట్ర వ్యాప్తంగా సంవత్సర కాలములో 418మంది రైతులు ఆత్మహత్య చేసుకోవడం విచారకరమని అన్నారు. తమ పర్యటనలో రైతు కుటుంబాల బాధలు చూసి చలించిపోయినామని అన్నారు .చిన్నారులు కన్న తల్లి కన్నీటి చుక్కలు తుడువడం చూస్తుంటే కడుపు తరుకు పోతుందని విచారం వ్యక్తం చేశారు. రైతులలో ఆత్మస్థైర్యం నింపి మీ తరుపున బి.ఆర్.ఎస్ పార్టీ పోరాడుతుందని కాంగ్రెస్ ప్రభుత్వ ఇచ్చిన రైతు హామీలు అమలు చేసేవరకు పోరాడతామని కాబట్టి ఆత్మహత్యలు చేసుకోవద్దని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం వందరోజులో రైతు బంధు,రైతు రుణ మాఫీ,రైతు భీమా,ఉపాధి,రైతు కూలీలకు రైతు భరోసా ఇస్తామని 14 నెలలు గడిచినా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించాడని ఖండించారు.

# పెద్దపల్లి జిల్లాలో తహసిల్దార్ ల బదిలీలు



PROCEEDINGS OF THE DISTRICT COLLECTOR, PEDDAPALLI

Present: Sri Koya Sree Harsha, I.A.S.

Procg. No.A1/02/2025 Dated:04.02.2025.

Sub: Public Servants - Peddapalli District - Tahsildars - Certain transfers and postings - Orders issued.

Read: Transfer requests of certain Tahsildars.

****

ORDER:-

The following transfers and postings of Tahsildars are issued on administrative grounds with immediate effect.

| Sl No | Name of the Tahsildar | Present post | Posted as |
|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 |
| 1 | Sri D. Rajaiah | Tahsildar, Manthani | Tahsildar, Peddapalli in place of Sri P. Raj Kumar, Tahsildar transferred |
| 2 | Sri P. Raj Kumar | Tahsildar, Peddapalli | Tahsildar, Manthani in place of Sri D. Rajaiah, Tahsildar transferred |

The Tahsildars transferred are deemed to have been relieved in the After Noon today i.e. on 04.02.2025 itself and directed to report at new posts immediately.

The Officers concerned are directed to intimate the date of joining of the individuals.

Sd/- Koya Sree Harsha, IAS.,
District Collector, Peddapalli.

To
The individuals.

Copy to the Revenue Divisional Officer, Peddapalli & Manthani.
Copy to the Tahsildar, Manthani and Peddapalli
Copy to the Asst. Director of Treasuries, Peddapalli.
Copy to CC to Collector / CC to AC(R) / CC to AC(LB).

// Attested //

Administrative Officer.

**అగ్నిధార న్యూస్ మంథని :** రాష్ట్రంలో రెండు ఉపాధ్యాయ, ఒక పట్టభద్రుల ఎమ్మెల్సీ (నల్గొండ-ఖమ్మం- వరంగల్ టీచర్ ఎమ్మెల్సీ, కరీంనగర్ - మెదక్ - ఆదిలాబాద్-నిజామాబాద్ టీచర్ ఎమ్మెల్సీ, కరీంనగర్-మెదక్-ఆదిలాబాద్-నిజామాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ) స్థానాల ఎన్నికలకు నోటిఫికేషన్ షెడ్యూల్ రిలీజ్ కాగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనీ ఎన్నికల వేడి మొదలైన తరువాత ప్రస్తుత పెద్దపల్లి జిల్లాలోని పలు మండలాల ఎమ్మార్వో లను బదిలీ చేస్తూ పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం ఉత్తర్వులు జారీచేశారు. బదిలీలు అయిన వారిలో మంథని తహసిల్దార్ గా విధులు నిర్వహిస్తున్న డి. రాజయ్య ను పెద్దపల్లి కి బదిలీ చేయగా, పెద్దపల్లి తహసిల్దార్ గా విధులు నిర్వహిస్తున్న పి. రాజ్ కుమార్ మంథని కి బదిలీ అయ్యారు. రామగిరి తహసిల్దార్ బి. రామ్ చందర్ రావ్ సుల్తానాబాద్ కి బదిలీ కాగా , సుల్తానాబాద్ తహసిల్దార్ గా ఉన్న బి.మధుసూధన్ రెడ్డి ముత్తారం (మంథని) కి బదిలీ అవగా ప్రస్తుత ముత్తారం తహసిల్దార్ పి. సుమన్ మరొక చోటుకి బదిలీ అయ్యారు. అకస్మత్తుగా తహసిల్దార్ లు బదిలీ కావడంతో త్వరలో గ్రామ పంచాయితీ ఎన్నికల నగారా కూడా మోగబోతుందని సర్పంచ్ లుగా పోటీ చేసే అభ్యర్థులకు అలజడి మొదలై ఓటర్లను ఆకర్షించేందుకు ఎవరి పద్ధతిలో ఉంటారు అంటూ ప్రజలలో గుసగుసలు మొదలయ్యాయి.

# ఆయిల్ ఫామ్ సాగుకు చర్యలు చేపట్టాలి






## జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష.

## ఆయిల్ ఫామ్ సాగుకు డ్రిప్ సౌకర్యం కల్పన వేగవంతం చేయాలి.

## ప్రతి మండలంలో అవసరమైన మేర యూరియా స్టాక్ అందుబాటులో పెట్టుకొవాలి.

**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి, ఫిబ్రవరి -04:**మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఆయిల్ ఫామ్ మొక్కల గ్రౌండింగ్,ఎరువుల లభ్యత పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రస్తుత సంవత్సరంలో మన జిల్లాలో 750 ఎకరాలలో ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ జరిగిందని, ఈ సంఖ్యను నిర్దేశిత లక్ష్యం మేరకు 1000 ఎకరాలకు తీసుకొని పోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఆయిల్ పామ్ సాగు పురోగతి పై వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ అధికారులు రెగ్యులర్ మానిటరింగ్ చేయాలని అన్నారు. ప్రతి వ్యవసాయ విస్తరణ అధికారి పరిధిలో లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని, దాని సాధన కోసం ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. జిల్లాలో పెద్ద రైతులను ముందుగా లక్ష్యం చేసుకొని, ఆయిల్ పామ్ సాగు వల్ల కలిగే ఉపయోగాలు వివరిస్తూ, వారిలో ఉన్న భూమిలో కొంత మేర ఆయిల్ పామ్ కు డైవర్ట్ అయ్యేలా చూడాలని అన్నారు. ఆయిల్ పామ్ సాగుకు ఆసక్తి కనబర్చే రైతుల నుంచి త్వరితగతిన మొక్కలకు, డ్రిఫ్ట్ కు డీడీ లు కట్టించాలని అన్నారు. ఆయిల్ పామ్ మొక్కలు నాటిన రైతుకు సబ్సిడీ అందేలా చూడాలని, డ్రిప్ ఇరిగేషన్ సౌకర్యం వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో రైతులకు అవసరమైన మేర ఎరువుల స్టాక్ అందుబాటులో ఉందని అన్నారు. మ ప్రతి మండలంలో అవసరమైన మేర యూరియా స్టాక్ అందుబాటులో పెట్టుకొవాలని, ఎక్కడ ఎటువంటి కొరత రావడానికి వీలు లేదని అన్నారు. మండలంలో ప్రైవేట్ వ్యాపారుల వద్ద ఉన్న స్టాక్ తనిఖీ చేస్తూ ఎక్కడ కృత్రిమ కొరత సృష్టించకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ఎరువుల కొరత సంబంధించి ఎక్కడైనా చిన్న సమస్య వచ్చిన వెంటనే స్పందించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో పంటల క్రాప్ బుకింగ్ పకడ్బందీగా పూర్తి చేయాలని, ఏం పంటలు ఎంత విస్తీర్ణంలో సాగు అవుతున్నాయో పక్కా వివరాలు మన వద్ద ఉండాలని కలెక్టర్ తెలిపారు.డి. హెచ్.ఎస్.ఓ జగన్మోహన్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులపై కలెక్టర్ కు ఫిర్యాదు

## సమైక్య అభివృద్ధికి సహకారం లేదు. ..10 శాతం కమిషన్ కి 5 శాతం మాత్రమే ఇచ్చారు.

## మహిళ శక్తి కార్యక్రమాలపై శ్రద్ధ లేదు. ..ఇరువురుపై శాఖ పరమైన చర్యలు చేపట్టాలి.

## జిల్లా సమక్య అధ్యక్షురాలు రావుల సరస్వతి.



**అగ్నిధార న్యూస్ పెద్దపల్లి క్రైమ్:** పెద్దపల్లి జిల్లాలోనీ జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కార్యాలయంలో పనిచేస్తున్న ఇద్దరు అధికారులపై, పెద్దపల్లి జిల్లా చైతన్య మహిళా సమాఖ్య సంఘం అధ్యక్షురాలు రావుల సరస్వతి గత నెల 31వ తేదీన ఫిర్యాదు చేశారు. డి ఆర్ డి ఓ వద్ద పనిచేస్తున్న సిసి కమ్యూనిటీ కోఆర్డినేటర్,జిల్లా సమైక్యకు సంబంధించిన విషయాలలో జోక్యం చేసుకొని, గోప్యంగా ఉండాల్సిన విషయాలను బహిర్గతం చేస్తూ, సమైక్య సభ్యుల మధ్య విభేదాలు సృష్టిస్తూ రాజకీయాలు చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. అదేవిధంగాఆశాఖలో పనిచేసే మరో కీలక అధికారి జిల్లా సమైక్యను అభివృద్ధి బాటలో నడిపించాల్సిన తాను మహిళా శక్తి కార్యక్రమాల పట్ల ఎలాంటి శ్రద్ధ చూపడం లేదని కలెక్టర్ కు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. గ్రామాల్లో ఐకెపి ( వివో ) గ్రామైక్య సంఘాల ఆధ్వర్యంలో వర్షాకాలం, యాసంగి రెండు పంటలకు, జిల్లాలో ( కేటాయించబడిన కేంద్రాల వద్ద ) వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను నెలకొల్పి తద్వారా వచ్చే మార్కెట్ కమిషన్ జిల్లా సమైక్యకు నిబంధనల ప్రకారం కమిషన్ 9.5 శాతం, గ్రామైక సంఘాలకు ( వివో కు ) 90.5 శాతం కమిషన్ ప్రతిసారి జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కార్యాలయం నుండి నేరుగా బ్యాంకు ఖాతాల్లోకి వేస్తారు. కానీ 2023 కు సంబంధించిన వరి ధాన్యం కొనుగోలు కమిషన్ జిల్లా సమైక్యకు, నిబంధనలకు విరుద్ధంగా 5 శాతం మాత్రమే మార్కెట్ కమిషన్ వేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. జిల్లా సమైక్య అభివృద్ధికి పాటుపడాల్సిన ఉన్నతాధికారులే ఈ విధమైన చర్యలకు పాల్పడితే సమైక్య అభివృద్ధి ఎలా జరుగుతుందని అన్నారు. ఇరువురుపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com